# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 14







## దుర్గమ్మ సేవలో అనిల్ చంద్ర పునేఠా



12 లో



# ప్రకృతి సాగుతో నేలతల్లి ఆరోగ్యం బాగు

14 లో

- సమతుల ఎరువుల వినియోగంపై దృష్టిపెట్టాలి
- రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి
- ధర్తీ మాత బచావో అభియాన్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

-విజయవాడ, మనంబ్యూరో

పి.మీరాహుస్సేన్ ఖాన్

## కలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు



14 లో

## కాంగ్రెస్‌కి మహిళలు అంటే చులకన

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

11 లో





పారా సిట్టింగ్ క్రికెట్ లో గుంటూరు జిల్లా నుంచి టీమ్ ఇండియా కు ఎంపికైన కంఠ ఈశ్వరరావు, షేక్ నాగూర్ వల్లి, బండపల్లి మహేష్, బండారు దుర్గారావులను అభినందించిన జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ. టీమ్ ఇండియాకు ఎంపికైన అభ్యర్థులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు మర్యాదపూర్వకంగా కలిసారు. విజయ పతాకతో తిరిగిరావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

- (గుంటూరు జిల్లా,మనం న్యూస్)

## రహదారి భద్రతను పెంపొందించేందుకు సమగ్ర చర్యలు



మైలవరం ఏప్రిల్ 23 మనం న్యూస్: స్థానిక పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, రహదారి భద్రతను పెంపొందించేందుకు సమగ్ర చర్యలు ప్రారంభించబడినట్లు తెలియజేయడమైనది. పట్టణంలోని అంతర్గత రహదారులపై జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించ బడింది. ఈ పరిశీలనలో పోలీస్ విభాగంతో పాటు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు అయిన ఆర్ బి (రోడ్లు భవనాలు) శాఖ ృఢ, తహసీల్దార్ (ఎం ఆర్ ఓ), ఏం పి డి ఓ, ఎలక్ట్రికల్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రింది అంశాలపై సమగ్రంగా పరిశీలన చేయబడింది: వాహనాల పార్కింగ్కు అనుకూలమైన ప్రదేశాల గుర్తింపు, బస్ బేలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల ఎంపిక, ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా కొత్త రహదారుల నిర్మాణం, టాక్టికల్, అర్బనిజం విధానంలో తాత్కాలిక మరియు శాశ్వత మార్పుల ద్వారా రహదారి భద్రత పెంపు ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రారంభించ బడింది. పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజలకు సౌకర్యవంతమైన, భద్రతతో కూడిన రహదారి వ్యవస్థను అందించడమే ప్రధాన లక్ష్యంగా తీసుకోబడింది. ఈ సంయుక్త పరిశీలనలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్-ఇన్స్పెక్టర్, సమన్వయంతో చర్యలు చేపట్టబడినవి. భవిష్యత్తులో కూడా ఈ విధమైన సమన్వయంతో చర్యలు కొనసాగించ బడుతూ, పట్టణాన్ని కంగెషన్ ఫ్రీ మరియు సేఫ్ ట్రాఫిక్ జోన్గా అభివృద్ధి చేయడానికి కృషి చేయబడుతుంది.


# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు జంక్‌ఫుడ్ దూరంగా ఉంచాలి



**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత**

పామర్రు, ఏప్రిల్ 23 ( మనం న్యూస్): పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే జంక్ ఫుడ్కు దూరంగా ఉంచడం తల్లిదండ్రుల తప్పనిసరి బాధ్యతగా తీసుకోవాలని పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు సెక్టార్ సూపర్వైజర్ టి. అనిత అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం సెక్టర్ లోని తాడంకి-3 అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య హాజరైన అనిత మాట్లాడుతూ, జాక్ ఫుడ్ తీసుకోవడం ద్వారా ఆరోగ్య అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడడంతో పాటు పిల్లల మెదడు, శారీరక ఎదుగుదల తగ్గుతుందన్నారు. దానికి తో పాటు వారిలో ఏకాగ్రత లోపించడం, చిరాకు వంటి సమస్యలు వస్తాయన్నారు. జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గి తరచుగా జబ్బుల బారిన పడుతుంటారన్నారు. పిల్లలకు ఇంట్లోనే తయారు చేసిన తాజా ఆహారాన్ని (అల్పాహారం, పండ్లు) ఇవ్వడం తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే అలవాటు చేయాలన్నారు . పిల్లల ముందు తల్లిదండ్రులు కూడా జాక్ ఫుడ్ తినకుండా ఉండాలనిసూచించారు. చిన్నారులకు ఏకాగ్రతను దెబ్బతీసే సెల్ ఫోనలను వారికి అందుబాటులో ఉంచకూడ దన్నారు.పిల్లలకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను నేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును ఆరోగ్యంగా ఉంచవచ్చనని వివరించారు. ఏఎన్ఎం శ్రీవిద్య మాట్లాడుతూ,వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అంగన్వాడీ చిన్నారుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఎండ తీవ్రత వల్ల పిల్లలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున, సంబంధిత అంగన్వాడి కేంద్రాలనిర్వాహకులు మరియు తల్లిదండ్రులు వైద్య ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు.చిన్నారులకు తగినంత సురక్షితమైన మరియు చల్లని త్రాగునీటిని నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతోపాటు గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా చూడాలని,మరియు పిల్లలను ఉక్కపోతకు గురికాకుండా చూడాలని సూచనలు చేశారు. వేసవిలో ఆహారం త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున, తాజా మరియు వేడి ఆహారాన్ని మాత్రమే చిన్నారులకు అందించాలన్నారు . నిల్వ ఉంచిన పదార్థాల వల్ల వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం ఉందని గ్రహించాలని చెప్పారు.పిల్లలకు నీటితో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ , కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇస్తూ ఉండాలన్నారు.పిల్లల్లో అలసట, నీరసం లేదా జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తను లేదా వైద్యుడిని సంప్రదించాలని కోరారు. అంగన్వాడి కేంద్రం నిర్వాహకుల ఒకరైన రాజేశ్వరి రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం కూడా 'పోషణ పక్వాడ' వంటి కార్యక్రమాల ద్వారా వేసవిలో చిన్నారులు మరియు గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అంగన్వాడీ కేంద్రాల నిర్వహకులు, ఆశా కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ పద్ధతితో రైతులకు లాభాలు



**కలెక్టర్ లక్ష్మీశ**

విస్సన్నపేట,ఏప్రిల్ 22,(మనం న్యూస్)ః విస్సన్నపేట మండలం గౌరంపాలెంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న వారికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్గానిక్ జిల్లాగా రూపాంతరం పొందాలని కలెక్టర్ తెలిపారు. ఏటీఎం పద్ధతి ద్వారా సేంద్రియ వ్యవసాయం చేస్తే ఎనీటైం మనీ ఉంటుందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలు తినడం వల్ల మనుషులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆర్డీవో ఏ.కుమార్, ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ,ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః నందిగామ మండలం ఐతవరం సొసైటీ నందు గురువారం నాడు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 55 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావుతో కలిసి లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా ఉజ్వల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఇళ్లలో మంటల పొగ కారణంగా మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరే లక్ష్యం

- **నూతన సబ్‌స్టేషన్ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**
- **నాణ్యత, పురోగతి, సాంకేతిక అంశాలపై అధికారులను నేరుగా ప్రశ్నించిన ప్రభుత్వ విప్**



నందిగామ, ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః నందిగామ మండలం అంబారుపేటలో నిర్మాణంలో ఉన్న నూతన సబ్స్టేషన్ పనులను గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కూటమి నేతలు, విద్యుత్ శాఖ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. సబ్స్టేషన్ నిర్మాణ పురోగతి, పనుల నాణ్యత, ఉపయోగిస్తున్న సామగ్రి ప్రమాణాలు, భద్రతా చర్యలు వంటి కీలక అంశాలపై సౌమ్య గారు నేరుగా అధికారులను ప్రశ్నించారు. ప్రతి విభాగం పనితీరును పరిశీలిస్తూ, ప్రజలకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబారుపేట సబ్స్టేషన్ పూర్తయితే పరిసర గ్రామాలకు విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గి, వ్యవసాయం,గృహ వినియోగం రెండింటికీ స్థిరమైన సరఫరా లభిస్తుంది. పనులు నిర్దేశిత గడువులో, అత్యుత్తమ నాణ్యతతో పూర్తి కావాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు సబ్స్టేషన్ నిర్మాణం గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే పర్యవేక్షణను అభినందించారు.

## నందిగామలో వడదెబ్బ నివారణకు హోమియో మందుల పంపిణీ

నందిగామ,ఎప్రిల్23(మనం న్యూస్)ః నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో గురువారం నాడు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో మందుల పంపిణీ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రజలకు స్వయంగా హోమియో మందులను పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. సేవా సంస్థలు వేసవి కాలంలో



ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముందుకు రావడం అభినందనీయమని, ప్రభుత్వం కూడా వడదెబ్బ నివారణ చర్యలను మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని హోమియో మందులను పొందారు. కార్యక్రమంలో కూటమి నేతలు,సత్య సాయి సేవా సమితి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం



**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 23,(మనం న్యూస్): నందిగామ మండలంలోని ఐతవరం గ్రామంలో ఎంపీ (రాజ్యసభ) ఆర్. కృష్ణయ్య ఎంపీలాడ్స్ నిధుల ద్వారా రూ.44 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రహదారి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వీసం నాగమణి ఇంటి నుండి పీడబ్ల్యూడీ పంపింగ్ స్కీం వరకు నిర్మించనున్న ఈ రహదారి గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఎంపీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు.స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ రహదారి నిర్మాణం వల్ల తమ సమస్యలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థాన కమిటీ చైర్మన్, కూటమి నేతలు,రైతులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌తో పాటు క్లిప్ కూడా పెట్టాలి

**ఎస్ ఐ అర్జున్**

పెనుగంచిప్రోలు,ఎప్రిల్23,(మనం న్యూస్): ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని ఎస్ ఐ అర్జున్ అన్నారు. గురువారం పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామ శివారులో హెల్మెట్ ధరించని వారికి నూతన హెల్మెట్లు కొనుగోలు చేసేలా చేశారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుంచి తమను తాము రక్షించుకోవచ్చని పోలీసులు తెలిపారు. రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు.



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో



నందిగామ,ఎప్రిల్23,(మనం న్యూస్): నందిగామ మండలం కమ్మవారిపాలెం ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో ఆర్.వి.ఎస్. ప్రసాదరావు అకస్మికంగా తనిఖీ చేశారు. మెనూలో ఉన్న వైట్ రైస్, వెజిటబుల్ కర్రీ, ఎగ్, చిక్కీ నాణ్యతను పరిశీలించారు. 45 మందిలో 38 మంది విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులకు రుచి, శుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం లో ఎటువంటి నాణ్యత లోపించిన ఉపేక్షించేది లేదు అని చెప్పారు.

# రైతు సంక్షేమం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అమ్మినేని జ్వాలా ప్రసాద్ వ్యాక్యలు

**వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దుకూరు సాయిబాబు**



నందిగామ,ఏప్రిల్ 23,(మనం న్యూస్): రైతు సంక్షేమం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దుకూరు సాయిబాబు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలందరికీ స్పష్టంగా తెలిసిన విషయమని, అలాంటప్పుడు రైతులు సుభిక్షంగా ఉన్నారని చెప్పడం పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడని, పంటలకు సరైన ధరలు లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్నను ప్రభుత్వ మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం కొనుగోలు చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో మాత్రం మొక్కజొన్న రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం మొక్కజొన్న ధరలు రూ.1600కు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేక రైతులు దళారుల చేతిలో పడిపోయి నష్టపోతున్నారని తెలిపారు. అదేవిధంగా, మంతా తుఫాన్ ప్రభావానికి గురైన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు చాలామంది రైతులకు సరైన పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు, పంట నష్టపరిహారాలు నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యాయని, రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం అదే అని గుర్తు చేశారు. అటువంటి పరిస్థితులను విస్మరించి, గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. అలాగే, జ్వాలా ప్రసాద్ కి స్వయంగా వ్యవసాయం లేదా పొలం ఉంటే, గత ప్రభుత్వ కాలంలో నష్టపరిహారం గానీ, సబ్సిడీలు గానీ వారి ఖాతాల్లో జమ అయ్యాయో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని, ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.ఇక ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో కందులు, పెసలు, మినుములు వంటి పంటలను మార్కెట్ యార్డ్ ద్వారా కొనుగోలు చేసిన పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నిస్తూ, దీనిపై బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి కేవలం రాజకీయ ప్రచారాల కోసం రైతులను ఉపయోగించుకుంటున్నారా అనే సందేహం ప్రజల్లో నెలకొంటోందని, దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఒక్క పంటకైనా సరైన కనీస మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాంటి సమయంలో రైతులు ఆనందంగా ఉన్నారని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను దాచిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదని, వెంటనే వాస్తవాలను అంగీకరించి రైతులకు న్యాయం చేసే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# చిత్రసీమను సుసంపన్నం చేసిన గాయని ఎస్. జానకి



గాంధీనగర్, ఏప్రిల్ 23 మనం న్యూస్: బహుభాషా గాయనిగా తెలుగు, తమిళం, మళయాళం, కన్నడం, హిందీ తదితర భారతీయ భాషలలో దాదాపు 49 వేల పాటలు పాడి భారతీయ చలనచిత్ర సీమను సుసంపన్నం చేసిన గాయనీయమణి ఎస్ జానకి అని పలువురు వక్తలు అన్నారు. శారదా కళాసమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం హనుమంతరాయ గ్రంథాలయం ఏసీ కాన్ఫరెన్స్ హాలులో జానకి 88వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శారదా కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డోగిపర్తి శంకరరావు మాట్లాడుతూ తమ కళాసమితి నిర్వహించిన కార్యక్రమంలో గంధర్వ గాయని ఎస్ జానకికి బంగారు పతకాన్ని దాదాపు 10 ఏళ్లకు పూర్వం ప్రదానం చేసినట్లు తెలిపి అతిథులతో కేక్ కట్ చేయించారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన ఆమె కరుణ, జాలి, దయలతో మానవీయ విలువలు మూర్తీభవించిన గాయని అన్నారు. డాక్టర్ ఎంసీదాస్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, కోడెబోయిన రామమోహనరావు, గడ్డం సత్యనారాయణ, సమితి ప్రధాన కార్యదర్శి వివికె నరసింహారావులు మాట్లాడుతూ పాత్రకు తగిన విధంగా పాడి సాహిత్యంలోని భావాన్ని శ్రోతలముందుంచగల గాత్ర సంపద కలిగిన గాయని జానకి అని అన్నారు. 55 ఏళ్ళ సుదీర్ఘకాలం పాటు పాడిన ఆమె ఎన్నో అవార్డులు, బిరుదులు లెక్కకు మించి అందుకోవడమే కాక జూ జాతీయ పురస్కారాలు, కేరళ, తమిళనాడు, ఒరిస్సా వంటి రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలు ఎన్నో ఆమెను వరించాయి. వైవిద్య భరితమైన గాత్రంతో అలనాటి నటి జమున మొదలు ఐదు తరాల హీరోయిన్ల వరకు ఆమె పాడిన ప్రతి పాట ప్రత్యేకతను పొందటమే కాక పాత్రకు తగిన విధంగా ఉండేదన్నారు. చలనచిత్ర గీతాలే కాక కాకుండా మరెన్నో ఇతర పాటలు, ఆల్బమ్స్ లో కూడా పాడిన ఆమె 2016 లో పాడటం విరమించారన్నారు. ఆమె నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# సొసైటీల అభివృద్ధి ద్వారా సభ్యులకు మెరుగైన సేవలు

**కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్**



జగ్గయ్యపేట ఏప్రియల్ 23 మనం న్యూస్: సొసైటీల అభివృద్ధి ద్వారా సభ్యులకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యమని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని గోపాలకృష్ణ సొసైటీ ఆధునీకరణ పనులకు పూజా కార్యక్రమం నిర్వహించి, పనులను గురువారం కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ, సొసైటీ అభివృద్ధి ద్వారా సభ్యులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో సొసైటీని అభివృద్ధి చేయడం వల్ల రైతులకు, సభ్యులకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్న బాబు , నెట్టెం శివరాం , గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు ధూళిపాళ్ల లక్ష్మణరావు , తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా , కృష్ణ ఫార్మసీ సొసైటీ ప్రెసిడెంట్ యానాల గోపీచంద్ , మంగోలు సొసైటీ చైర్మన్ బొల్లం పురుషోత్తం , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుంజ ఏడుకొండలు వైవీఎస్ రెడ్డి , స్టాలిన్ , జగ్గయ్యపేట బ్రాంచ్ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.


## నూతన సబ్ రిజిస్ట్రార్‌గా ప్రశాంత్ కుమార్



**నందిగామ,ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః** నందిగామ నూతన సబ్ రిజిస్ట్రార్‌గా పి.ప్రశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ పడమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేసిన ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కార్యాలయ సేవలను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారిస్తానన్నారు.


## నందిగామలో దాహం కేకలు

- **అలమటిస్తున్న ప్రజలు**
- **పట్టించుకోని అధికారులు**



**నందిగామ, ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః** నందిగామలోని డీవీఆర్ కాలనీ 17, 18 వార్డుల్లో తాగునీటి పంపులను వదిలి 20 రోజులకు పైగా అవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. వేసవికాలంలో తాగునీటి కొరత ఎక్కడా రాకుండా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. తాగునీటి కుళాయి బిల్లులకు మాత్రం నోటీసులు జారీ చేస్తున్నారని, నీటిని మాత్రం అందించడంలేదని పేర్కొన్నారు.

## నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొన్న యువ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్



**జగ్గయ్యపేట ఏప్రిల్ 23 మనం న్యూస్ః** నిశ్చయ తాంబూలాలు వేడుకలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయుడు యువ నేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్ జి ఎస్ కాలేజీ ఆవరణలోని ఆడిటోరియం నందు దామెర్ల అంజనీ ప్రసాద్ ( పి ఏ ప్రసాద్) కుమారుడు మరియు వేదాద్రి గ్రామానికి చెందిన వల్లపునేని శ్రీనివాసరావు కుమార్తె ల వివాహ నిశ్చయ తాంబూల కార్యక్రమంలో పాల్గొని యువ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రముఖులు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

## షావోమి నుంచి రెడ్ మీ ఏ7, రెడ్ మీ ఏ7 ప్రో

**గాంధీనగర్ ఏప్రిల్ 23 మనం న్యూస్:** భారతదేశంలో రెడ్ మీ ఏ7 సిరీస్ను విడుదల చేస్తున్నట్లు షావోమి ఇండియా వెల్లడించింది. విశ్వసనీయత, అద్భుతమైన డిస్ప్లే, ఎక్కువసేపు నిలిచి వుండే బ్యాటరీ పనితీరుపై దృష్టి సారించి, అందరికీ అందుబాటు ధరలలో తమ స్మార్ట్ఫోన్ పోర్ట్ఫోలియోను విస్తరిస్తోంది. రెడ్ మీ ఏ7లో 6.88-అంగుళాల పెద్ద డిస్ప్లే ఉండగా, రెడ్ మీ ఏ7 ప్రోలో 6.9-అంగుళాల హెచ్డి ప్లస్ డిస్ప్లే ఉంది. ఇది 120హెర్ట్జ్ వరకు రిఫ్రెష్ రేట్కు మద్దతు ఇస్తూ, మరింత స్పష్టమైన దృశ్యాలను, సులభమైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. సౌకర్యం, వినియోగం కోసం రూపొందించబడిన ఈ డిస్ప్లే, కంటి రక్షణ కోసం ట్రిపుల్ టియువి రైన్ల్యాండ్ సర్టిఫికేషన్లతో పాటు, వివిధ పరిస్థితులలో స్థిరమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి వెట్ టచ్ టెక్నాలజీతో వస్తుంది.




## మోసాల నియంత్రణలో అప్రమత్తతతో వ్యవహరించాలి




- **డిసిపి లక్ష్మీనారాయణ తో సహా వక్తల పిలుపు**

**జగ్గయ్యపేట ఏప్రియల్ 23 మనం న్యూస్ః** మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణలో అప్రమత్తత ,అవగాహనతో వ్యవహరించాలని, అలానే పిల్లల ప్రవర్తన సెల్ ఫోన్ వినియోగం వారి స్నేహాల పై తల్లిదండ్రులు దృష్టి సారించాలని విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ తో సహా వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో మహిళలపై జరుగుతున్న నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో విజయవాడ రూరల్ డిసిపి , లక్ష్మీనారాయణ, ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సభలో నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలి అంటే మహిళ పాత్ర కీలకం అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న మోసాలు నేరాల పట్ల మహిళలు అప్రమత్తగా వ్యవహరించాలని అన్నారు. అవసరానికి మించి,మితిమీరిన సెల్ ఫోన్ వినియోగంతో సమాజంలో మేలు కంటే చెడు ఎక్కువ జరుగుతోందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆడ పిల్లలైన ,మగ పిల్లలైనా వారి ప్రవర్తన పట్ల, సెల్ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. మహిళల పట్ల జరిగే అఘాయిత్యాలు నేరాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన స్నేహాలు సెల్ ఫోన్ వినియోగంపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలన్నారు. ఆడపిల్లలైన మగ పిల్లలైనా సెల్ఫోన్ వినియోగం తగ్గించి భవిష్యత్తుకు ఉపయోగపడే విద్య, పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సూచించారు. పిల్లలు చదువు పట్ల కంటే ఇతర అంశాల పట్ల దృష్టి సారించడంతో విపరీత పరిణామాలు సమాజంలో ఎదుర్కోవలసి వస్తోందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రోత్సహించే రీతిలో ప్రవర్తించాలని వారితో ఆత్మీయతతో ప్రవర్తించాలని వారికి లక్ష్యాన్ని నిర్దేశించేలా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను చర్యలను చేపడుతోందని వివరించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పిల్లలతో పెద్దలు ఆత్మీయతతో మాట్లాడాలని, పిల్లలతో మనం ఆత్మీయత తో మాట్లాడకపోతే వారు వేరే వారితో ఆత్మీయత కోరుకుంటారని దీని పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగంపై నియంత్రణ లేకపోవడంతో మన మనసుల నియంత్రణ కోల్పోతున్నామని అన్నారు .తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని పిల్లలకి సమస్యలు ఎదురైతే ధైర్యంగా వ్యవహరించేలా వారిని తీర్చిదిద్దాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. మహిళల రక్షణ పిల్లల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సెల్ ఫోను తో అనేక అనర్థాలు ఎదురవుతున్నాయని అన్నారు. పిల్లల సెల్ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాలు పట్ల పోలీసులకు తగిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సిడిపిఓ సత్యవతి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు, పట్టణ ఎస్సై జి రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడి తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయటంలో బూత్ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలి

- **వైయస్సార్ సిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్**
- **పెనుగంచిప్రోలు వసంత విహార్ గార్డెన్స్ నందు జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం లో నేతల పిలుపు**




**జగ్గయ్యపేట ఏప్రిల్ 23 మనం న్యూస్ః** ప్రతి బూత్ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటం అత్యంత ముఖ్యమని బూత్ కమిటీ సభ్యులు కీలకపాత్ర పోషించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తో సహా వక్తలు పిలుపు ఇచ్చారు. గురువారం పెనుగంచిప్రోలు వసంత విహార్ గార్డెన్స్ లో జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ , జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు కే సుధాకర్ రెడ్డి , జిల్లా బూత్ కమిటీల విభాగ అధ్యక్షులు సయ్యద్ అలీమ్ , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. బూత్ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు .ప్రతి కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు .ప్రతి కార్యకర్త తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు .ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్లో సమన్వయంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీపై నమ్మకాన్ని మరింత బలపడేలా బూత్ కమిటీ నేతలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జడ్పీటీసీ సభ్యులు వూట్ల నాగమణి- నాగేశ్వరరావు, యేసుపోగు దేవమణి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, వత్సవాయి పెనుగంచిప్రోలు, నందిగామ మండల బూత్ కమిటీ అధ్యక్షులు తంగిరాల రాము, షేక్ జాన్ మియా నందిగామ నరేష్, తోట మురళీకృష్ణ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వత్సవాయి నందిగామ మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, బూడిద నరసింహారావు, గుత్తా శంకర్రావు రేఖ



శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధి సంపత్ విజిత, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు చంగవల్లి సాయిరాం, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, కార్యకర్తల అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రీడ్ ,రిపిట్, రివ్యూ అంశాలు పాటిస్తే ఉజ్వల భవిష్యత్తు



**జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్**


**జగ్గయ్యపేట ఏప్రియల్ 23 మనం న్యూస్:** విద్యార్థులు రిడ్, రిపిట్ ,రివ్యూ అలవాట్లను పాటిస్తే మంచి ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును పొందుతారని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్చ్ మెడిస్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ జయంతిపురం వారి సహకారంతో నూతనంగా నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ను స్థానిక నాయకులు, పాఠశాల యాజమాన్యంతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ పోచంపల్లి గ్రామంలోని హై స్కూల్లో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్లాంట్ అవసరాన్ని సొసైటీ అధ్యక్షులుముల్లంగి రామకృష్ణారెడ్డి , విద్యా కమిటీ చైర్మన్ పోతన బోయిన నరసింహారావు లు అనేకసార్లు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆర్కే మెడిక్స్ సహకారంతో ఈ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి వ్యవసాయం చేస్తూ పిల్లలను చదివిస్తారని, అలాంటి విద్యార్థులు మరింత శ్రమించి మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా మూడు ముఖ్యమైన అంశాలను పాటించాలని గుర్తుచేశారు. విద్యార్థులు రీడ్ , రిపీట్,రివ్యూ ఈ మూడు అలవాట్లు ఉంటే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. స్వామి వివేకానంద మాటలను ఉదహరిస్తూ ఏకాగ్రతతో వింటేనే జ్ఞానం నిలుస్తుందని, ఏకాగ్రత విజయానికి మూలమని తెలిపారు. కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, చదువుతో పాటు క్రమశిక్షణ కూడా అత్యంత అవసరమని అన్నారు. విద్యార్థులు మనసా, వాచా, కర్మేనా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పాఠశాలకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.మధ్యాహ్న భోజన షెడ్ నిర్మాణం పాఠశాల స్టేజ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి తమ గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి , జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు వివిధ హోదాలలో ఉన్న గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి తాకిన పెట్రోల్ కొరత



**వీరులపాడు, ఏప్రిల్ 23, మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల లో పలు పెట్రోల్ బంక్ లకు ఇంధన కొరత నెలకొంది, వీరులపాడు ప్రజలు రోజు ఏదోఒక అవసరం కోసం మరియు పనులకోసం మండలం నుండి కంచికచర్ల వెళ్ళుతుంటారు, గురువారం రోజు సడనుగా ఇందనము లేదు అని బోర్డు లు చూసి వీరులపాడు మండలం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. గవర్నమెంట్ ఇప్పటికైనా శ్రద్ద చూపి ఇందనం కొరత రాకుండా చూసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా శ్రీమన్నారాయణ మహా యజ్ఞ ఉత్సవాలు



**రూ.లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే**

**మనం న్యూస్ కోడూరు:** విజయలక్ష్మి దంపతులు108 హోమ గుండాలతో అగ్ని ప్రతిష్ఠ హోమం, కోటి అష్టాక్షరి మంత్ర హవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కోడురు మండల పరిధిలోని ఉల్లిపాలెంలో అభినవ మేల్కోటగా పేరు గాంచిన శ్రీగోదా రాజ్యలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణ స్వామివారి ఆలయం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ రాజగోపుర కుంభ ప్రోక్షణ, మహాయజ్ఞ ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజు గురువారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు ముఖ్య అతిధులుగా విచ్చేసి 108 హోమ గుండాలతో అగ్ని ప్రతిష్ట హోమం, కోటి అష్టాక్షరి మంత్ర హవనాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ధ్వజారోహణం గావించారు.ఈ మహాయజ్ఞ కార్యక్రమాలకు ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు శ్రీ త్రిదండి అష్టక్షరీ జీయర్ స్వామిజీకి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు తమ కుటుంబం తరపున లక్ష రూపాయల విరాళం అందించారు.ఆలయ చైర్మన్ బూరగడ్డ హరినాథ్ బాబు, వైస్ చైర్మన్ మద్దాళి ప్రసాద్, సెక్రటరీ జూపూడి సుభా చంద్రబోస్ అన్నం యోగానందు అన్నం సురేంద్రనాథ్ బాలు శ్రీనివాస్ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎస్ఐ చాణక్య తమ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ వినతి ద్వారా 30.000 వేల రూపాయలు టిఫిన్ బండి అందజేసిన టిడిపి యువ నాయకుడు బొండా సిద్ధార్థ

**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ప్రజాదర్బార్ వినతికి వెంటనే స్పందన గృహిణికి ఉపాధి భరోసా కల్పించిన పి -4 మార్గదర్శి బొండా సిద్దార్ధ.నాగలక్ష్మి కుటుంబానిక్ష్మి30,000 వేల రూపాయల టిఫిన్ బండి ని అందజేసిన మార్గదర్శి బొండా సిద్దార్ధ.గురువారం ఉదయం సింగ్ నగర్ లోని సెంట్రల్ వారి కార్యాలయం నందు ప్రజాదర్బార్లో గతవారం నిర్వహించిన సింగినగర్ ప్రాంతానికి చెందిన నాగలక్ష్మి అనే గృహిణి తన కుటుంబ పోషణ కోసం టిఫిన్ వ్యాపారం నిర్వహిస్తున్నానని, ప్రస్తుతం రోజువారీగ్గ30 రూపాయలు అద్దె బండి పై ఆధారపడుతూ ఎంతో కష్టపడుతున్నానని, తనకు స్వంత టిఫిన్ బండి కల్పిస్తే మరింత స్థిరంగా ఉపాధి పొందగలనని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ని వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు.ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించే ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వెంటనే స్పందించి, వారం రోజులు కూడా పూర్తికాకముందే పి -4 పథకం ద్వారా మార్గదర్శకులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ ముందుకు వచ్చి సుమార్గు30,000 విలువ గల ఆధునిక సౌకర్యాలతో కూడిన టిఫిన్ బండిని ఏర్పాటు చేసి లబ్ధిదారురాలికి స్వయంగా అందజేశారు, ఈ టిఫిన్ బండి ద్వారా నాగలక్ష్మి తన వ్యాపారాన్ని విస్తరించుకుని, ఆదాయాన్ని పెంచుకునే



అవకాశాన్ని పొందింది. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారానే పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయి అని, ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన ప్రతి సమస్యను గౌరవంతో స్వీకరించి, తక్షణ పరిష్కారం చూపించడం మా నాయకత్వ ధోరణి అని, నాగలక్ష్మి వంటి మహిళలు కష్టపడి పనిచేసి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పం మాకు ప్రేరణగా ఉంటుంది అని, ఇలాంటి వారికి అవసరమైన సహాయం అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని, రాబోయే రోజుల్లో కూడా పేదలకు, నిరుపేదలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలియజేసారు.టిఫిన్ బండి అందుకున్న నాగలక్ష్మి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, నా పరిస్థితిని అర్థం చేసుకుని ఇంత త్వరగా సహాయం చేసిన బొండా ఉమామహేశ్వరరావు కి, బొండా సిద్ధార్థ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం వల్ల నా కుటుంబానికి స్థిరమైన ఆదాయం లభిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో :- ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్ ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరక శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బంగారు నాయుడు, ప్రధాన కార్యదర్శి బూదాల సురేష్, ఇంచార్జ్ ఎస్.కె జాన్ వలి, ఎస్.కె ఫర్వీన్, ఎస్ డి గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్ని ప్రతిష్టాపన

**మనం న్యూస్ కోడూరు :** అభినవ మేల్కోట (ఉల్లిపాలెం) గ్రామంలో జరుగుతున్న శ్రీమన్నారాయణ మహా యజ్ఞం కార్యక్రమాల్లో భాగంగాశ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానుజ జీయరు స్వామివారు (మేల్కోట) కర్ణాటక వార్ల ఆధ్వర్యంలో నేడు 5వరోజు అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రధానయజ్ఞాచార్యులు శ్రీమన్నారాయణ చార్యులు విచ్చేసిన భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ మహా యజ్ఞం కమిటీ సభ్యులు బూరగడ్డ హరినాథ్ బాబు, మద్దాలి ప్రసాద్, అన్నం సురేంద్రనాథ్ అన్నం యోగానందు జూపూడి సుభాష్ చంద్రబోస్ కోట సత్యనారాయణ శ్రీ పాంచజన్య గీతా పారాయణం సౌగ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## స్కూల్ విద్యార్థులు ఆనందాలతో
# ప్రారంభమైన వేసవి సెలవులు



వీరులపాడు, ఏప్రిల్ 23, మనం న్యూస్ః వీరులపాడు మండలం లో స్కూల్ వేసవి సెలవులు పారంభంవటం తో విద్యార్థులు సంతోషం వ్యకత పరిచినారు, వేసవి సెలవలు ఈ నెల 24 నుంచి జూన్ 11 వరుకు ఉంటాయి అని విద్యాశాక నిర్ణయం తీసుకున్నారు, ఎండలు త్రివతము ఎక్కువగా ఉండటం వలన ఈ విద్య సంసరం గురువారం ఆఖరి రోజు అవటం తో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సూచనలమేరా స్కూల్ ఉపాధ్యాయ లు విడ్యార్థులుకు కొన్ని సూచనలు చేసినారు, ఎండలకు భయటుకు వెళ్ళవద్దు అని, ఎక్కువ గా నీరు తీసుకోవాలని,మజ్జిగ నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని, తెలియని కొత్త కోనేరు కు ఈత కు వెళ్ళవద్దు అని ఉపాద్యాలు సూచించినట్లు విధ్యార్థులు తెలియచేసినారు, ఇది తెలుసుకొని తల్లితండ్రులు చాలా సంతోషం వ్యక్తపరిచినారు.

# విజయవాడ డివిజన్ రికార్డు స్థాయి ఆదాయం

- కేవలం 22 రోజుల్లో రూ 10 కోట్ల టికెట్ తనిఖీ ఆదాయం
- దక్షిణ మధ్య రైల్వేలోనే సరికొత్త రికార్డు

విజయవాడ ఏప్రిల్ 23ః దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో విజయవాడ డివిజన్ ఒక అసాధారణ మైలురాయిని అధిగమించింది. ఏప్రిల్ 2026 నెలలో టికెట్ తనిఖీల ద్వారా రూ 10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ మొత్తంలో ఒకే డివిజన్ ఒకే నెలలో ఇంతటి భారీ ఆదాయాన్ని సాధించడం ఇదే తొలిసారి. నెల ముగియడానికి ఇంకా 7 రోజుల సమయం ఉండగానే ఏప్రిల్ 22 నాటికి ఈ ఘనత సాధించారు. అక్టోబర్ 2025లో నమోదైన అత్యధిక ఆదాయం రూ 8.59 కోట్లు కాగా ప్రస్తుతం రికార్డు కనుమరుగైపోయింది విజయవాడ డివిజన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ 76.34 కోట్ల వార్షిక ఆదాయంతో ఇప్పటికే అగ్రస్థానంలో ఉంది. విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా టికెట్ తనిఖీ సిబ్బందిని , కమర్షియల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిబ్బంది అప్రమత్తత వల్ల రైల్వే ఆదాయం పెరగడమే కాకుండా, టికెట్ లేకుండా ప్రయాణించే వారిని నియంత్రించడం ద్వారా నిజాయితీ గల ప్రయాణీకులకు మెరుగైన సేవలందించే వీలు కలుగుతుంది‘ అని పేర్కొన్నారు.

### వ్యూహాత్మక తనిఖీలు

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి. ప్రశాంత కుమార్ పర్యవేక్షణలో, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐ.ఎస్.ఆర్. మూర్తి నాయకత్వంలోని బృందం ఈ తనిఖీలను సమన్వయం చేసింది. టికెట్ లేని ప్రయాణాలు, అక్రమ ప్రయాణాలు , బుక్ చేయని లగేజీపై విధించిన జరిమానాల ద్వారా ఈ ఆదాయం సమకూరింది. రైల్వే అధికారులు ప్రయాణీకులకు విజ్ఞప్తి చేస్తూ, జరిమానాలు , అసౌకర్యాన్ని నివారించడానికి ఎల్లప్పుడూ సరైన టికెట్ , తో ప్రయాణించాలని కోరారు..



# కొనసాగుతున్న నేతన్నల దీక్షలు

- 2వ రోజునిరాహార దీక్షలకు మద్దతుల వెల్లువ
- దీక్షలలో కొనసాగుతున్న 14 మంది నేతన్నలు
- నేటితో ముగియనున్న దీక్షలు

మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్ః చేనేత వృత్తి రక్షణకు నేతన్నల సమస్యల పరిష్కారం కొరకు చేనేత కార్మిక సంఘాలు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం ఉదయం ప్రారంభమైన ఈ దీక్షలలో భాగంగా రెండవ రోజు గురువారం పలువురు దీక్ష సిబిధాన్ని సందర్శించి తమ మద్దతులను తెలియజేశారు. ఎంతోకాలంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదని, కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, చేనేత రంగం కుదేలవుతున్న క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతును తెలియజేస్తూ పలు ప్రజా సంఘాలు, పలు పార్టీల నేతలు మద్దతులను తెలియజేశాయి. న్యాయపద్యమైన డిమాండ్ సాధనకు తమ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని రాబోయే కాలంలో ప్రతి నిరసన కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, వైసీపీ, బీసీవై ఇతర ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతులను తెలియజేశారు.

### పేరు గొప్ప... ఊరు దిబ్బల నేతన్నల పరిస్థితిః సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు దీక్షలో పాల్గొన్న 14 మందిని కలిసి మద్దతు తెలిపారు. చేనేత పరిస్థితి పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న సామెతగా మారిందని చేనేత బట్టలకు ఎంతో విలువ ఉందని కానీ చేనేత కార్మికుల జీవనం మాత్రం దుర్భరంగా ఉందన్నారు. చేనేత కార్మికులు సమస్యల పరిష్కారమవుతాయని రెండేళ్ల నుండి ఎదురు చూశారని కానీ నేటికీ పరిష్కారం కాకపోవడంతో ఆందోళనకు దిగగా చెప్పలేదని చెప్పారు. కార్మికులు కోరుతున్నాం సమస్యలు సాధ్యం కానివి ఏమీ లేవని పాలకులు తలుచుకుంటే పరిష్కారం చేయవచ్చునని కానీ వారు ఆలోచన చేయడం లేదన్నారు. కార్పొరేట్ల టెక్స్టైల్ కంపెనీలకు లబ్ధి చేకూర్చే విధంగా విధానాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం చేనేతను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. చేనేత వృత్తి దెబ్బతింటుందని కార్మికులు రోడ్డున పడుతున్నారని దయనీయంగా వారి పరిస్థితి మారిందని పోషకాహారాన్ని సైతం కొన్ని ప్రాంతాల్లో కోల్పోతున్నారని వివరించారు. విద్యుత్తు ఉచితంగా అని చెప్పి రెండేళ్ల కాలం గడిచిందని, ఇప్పుడు అమలు చేస్తామని చెబుతూ అందరికీ ఇవ్వకుండా కొర్రీలు పెడుతున్నారని తెలిపారు. చేనేత అనుబంధ వృత్తులలో ఉన్న వారికి కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలు చేయాలని కోరారు. వారికి రుణాలు అందించాలని నూతన నేస్తం లాంటి పథకాలను ప్రతి నేతన్న కుటుంబానికి వర్తింపజేయాలని సూచించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న నియోజకవర్గ ప్రతినిధి లోకేష్ బాధ్యత తీసుకొని హామీలను అమలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలతో పని లేకుండా చేనేతరంగా నాదుకోవడానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు చేసే పోరాటాలకు ఎల్లప్పుడూ తాము కలిసొస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత రంగం లో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి చూపి ఉత్పత్తులను కొనుగోలు చేసి వెంటనే వాటికి నగదును చెల్లించడం చేయాలని కానీ అవి జరగడం లేదని ఫలితంగా ఉత్పత్తులకు విలువ తగ్గిపోతున్నదని చెప్పారు. కొనుగోలు చేసిన ఉత్పత్తులకు వెంటనే నగదులు చెల్లించి సహకార సంఘాలను ఆదుకోవాలని కోరారు. ఆప్కో స్థాపించిన ఉద్దేశానికి అనుగుణంగా పరిపాలన విధానంలో మార్పులు రావాలని ఉద్యోగుల సంఖ్య పెరగాలని స్థాపన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆప్కో నడిపే విధానం సరిగా లేకపోవడం వలన పని కల్పించే విధానంలో మార్పులు రావడంలేదని చెప్పారు. రంగులు, జరీ, సిల్కులపై సబ్సిడీలు రావడంలేదని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 24వేలు నేతన్నల కుటుంబాలకు అందించారని కానీ నేడు అవి ఎక్కడా అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి నాగరికత నేర్పిన నేతన్నలకు ప్రభుత్వాలు సహకారాలు అందించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందరికి అందించాలని కోరారు. నేతనలు గర్వపడేలా చేనేత రంగం రక్షణకు నడుం బిగించాలని వైసీపీ తరఫున తమ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### చేనేత బ్రాండ్ అంబాసిడర్ ఎక్కడ... ఈశ్వరయ్య సూటి ప్రశ్న

రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న 48 గంటల నిరాహార దీక్షలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3.30 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేత రంగానికి కేవలం 0.03 శాతం నిధులు కేటాయించడం నేతన్నలను వంచించడమేనని విమర్శించారు.చేనేతకు బ్రాండ్ అంబాసిడర్గా ఉంటానన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు నేతన్నల ఆత్మహత్యలపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జీఎస్టీ రద్దు చేయించాలని, ప్రభుత్వ హాస్టళ్లకు చేనేత వస్త్రాలనే సరఫరా చేస్తూ, ఉద్యోగులు వారానికి రెండు రోజులు చేనేత దుస్తులు ధరించేలా జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య మాట్లాడుతూ ఎండలను ఉన్న సైతం లెక్కచేయకుండా చేనేత పరిరక్షణకు నేతన్నలు రోడ్డుమీదకు వచ్చి దీక్షలో చేపడుతుంటే కనీసం స్పందన లేకుండా పోయిందని పేర్కొన్నారు. 24 గంటలకు గడిచినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు కనీస స్పందన కరువైందన్నారు. నేతన్నలకు ఇవ్వాల్సిన 203 కోట్ల బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. పాలకులు హెలికాప్టర్లకు, పబ్లిసిటీలకు ఇచ్చే ఖర్చు కొద్ది మేర తగ్గించుకుంటే ఆ బకాయిలు చెల్లించవచ్చునని కానీ ఆ దిశగా చర్యలు లేవన్నారు. సహకార సంఘాలకు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత పై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని కోరారు. సంక్షేమ గృహాలకు అందించే దుప్పట్లు వస్త్రాలను చేనేత వాటిని అందించాలని కానీ పాలకులు పవర్ లూమ్ వస్త్రాలను అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా నేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ప్రధాన వృత్తులలో చేనేత ఒకటి అని అటువంటి వృత్తి నేడు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఒకలా వాగ్దానాలు చేసి ఆ తర్వాత మరోలా పాలన ఉందని పేర్కొన్నారు. వృత్తుల సంరక్షణకు వృత్తిలో నైపుణ్య పెంపుదలకు ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రభుత్వం నడుం బిగించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ చేనేత ఐక్య కార్యచరణ కమిటీకి తమ మద్దతును తెలిపారు. చేనేతకు భారీగా డిమాండ్ ఉంటే కార్మికుల కు ఉపాధి, మజూరి మరోలా ఉందన్నారు. పెరిగిన ధరలు కు అనుగుణంగా మజూరీలను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు సుధీర్ బాబు మాట్లాడుతూ నేతన్నలకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోకు తప్పదని హెచ్చరించారు. చేనేతకు మంచి స్థానం కల్పిస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు ఎక్కడ అని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా పాలకుల విధానాలు ఉన్నాయని నేతనులను ఆదుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీసీవై పార్టీ రాష్ట్ర మహిళా కో కన్వీనర్ స్వాతి గౌడ్ మాట్లాడుతూ నేతన్నల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి మద్దతు తెలుపుతూ పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. చేనేతరంగా రక్షణకు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించాలని లేనిపక్షంలో భవిష్యత్తు లో జరిగే నిరసన కార్యక్రమాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. వైసిపి నాయకులు చిల్లపల్లి మోహన్ రావు లు మాట్లాడుతూ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ నాయకులు కోట మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, చేనేత కార్మిక సంఘం నాయకులు డోకిపర్తి రామారావు, కౌతవరపు వెంకటేశ్వరరావు, కొండేటి కుమారి, పంచల నరసింహారావు, సిపిఎం నాయకులు మున్నంగి చలపతిరావు, ఏం బాలాజీ, కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సలీం, ఎలమందరావు, జంజనం శారద, చేనేత సంఘం నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బీసీవై పార్టీ నాయకులు ఆదిన సతీష్ బాబు, బ్రహ్మయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.



# దేశం గర్వించేలా క్రీడల్లో ఎదగాలి




▶▶ పట్టుదల, ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగండి

▶▶ క్రీడాకారులకు ఒలింపిక్స్ పతక విజేత సాక్షి మాలిక్ సూచన

▶▶ ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో ఉద్గమ్ క్రీడోత్సవాలు ప్రారంభం

మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్ః భారత్ గర్వించేలా క్రీడల్లో ఎదగాలనీ, ఇందుకోసం పట్టుదలతో కూడిన సాధన ఎంతో అవసరమని అంతర్జాతీయ మహిళా రెజ్లర్, రియో ఒలింపిక్స్ పతక విజేత, పద్మశ్రీ, సాక్షి మాలిక్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో క్రీడలకు అత్యత ప్రాధాన్యత లభిస్తోందనీ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయం మన వెంటే ఉంటుందని ఆమె అన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉదయం ఉద్గమ్-2026 పేరిట జాతీయస్థాయి క్రీడోత్సవాలను సాక్షి మాలిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల ప్రారంభ సభలో సాక్షి మాలిక్ ప్రసంగించారు. తాను 12వ ఏట నుంచే రెజ్లింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టాననీ, ఏనాటికైనా ఒలింపిక్స్లో పతకాన్ని సాధించాలన్న తన కోరిక 2016 రియో ఒలింపిక్స్లో నెరవేరిందన్నారు. మన వల్ల భారత జాతీయ పతాకం అంతర్జాతీయ క్రీడా వేదికపై ఎగురుతుంటే కలిగే ఆనందం వర్ణించనలవి కాదన్నారు. ఎంచుకున్న క్రీడా రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కఠోర శ్రమ, సాధనతో దాన్ని అధిగమించాలని సాక్షి మాలిక్ హాజరైన క్రీడాకారులకు సూచించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ. ఎస్ఆర్ఎంలో వరల్ క్లాస్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామనీ, విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగంలోనూ రాణించాలన్నారు. నిష్ణాతులైన క్రీడా రంగ నిపుణుల్ని సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు.

### క్రీడాకారులకు రూ.20 లక్షల పారితోషికం...

ఈ సందర్భంగా ఏపీ ఎస్ఆర్ఎం క్రీడాకారులు ఆదిత్య, అనామిక, ముబాసినా లకు వర్సిటీ తరపున రూ.20 లక్షల ప్రోత్సాహక పారితోషికాన్ని అందజేశారు. వీరు ముగ్గురూ అమరావతి ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థులు. ఇటీవల మంగుళూర్లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీల్లో వీరు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్లు, ముఖ్య అతిథి సాక్షి మాలిక్ చేతుల మీదుగా వీరికి పారితోషిక చెక్కులను అందజేశారు. అనంతరం సాక్షి మాలిక్తో పాటు గౌరవ అతిథిగా హాజరైన అర్జున అవార్డు గ్రహీత సత్యవ్రత్ కడియన్లను యూనివర్సిటీ వీసీ సతీష్ కుమార్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ వి౦, అసోసియేట్ డైరెక్టర్ సుస్మితాసింగ్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల్లో పటిష్టతకు డిజిటల్ కమ్యూనికేషన్



▶▶ 5జి స్మార్ట్ ఫోన్లతో మరింత వేగంగా వి.ఓ.ఏల సేవలు.

▶▶ రాజకీయాలకు తావు లేకుండా డ్వాక్రా సంఘాలు.

▶▶ చీటింగ్ చేసిన వారిని ఉపేక్షించేది లేదు.

▶▶ 220 మంది బుక్ కీపర్లకు సెల్ ఫోన్లు అందజేత.

మైలవరం ఏప్రిల్ 23 మనం న్యూస్ః డ్వాక్రా సంఘాలను మరింత పటిష్టం చేయడానికి డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. నియోజవర్గ పరిధిలోని 220 మంది గ్రామైక్య సంఘాల సహాయకులకు (వి.ఓ.ఏలు) (బుక్ కీపర్లు) 5జి సాంకేతికతతో కూడిన స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రాజకీయాలకు తావు లేకుండా తన హయాంలో డ్వాక్రా సంఘాల నిర్వహణ ఉందన్నారు. డ్వాక్రా సంఘాలలో నిధుల దుర్వినియోగం, చీటింగ్ వంటి పనులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. ముచ్చినపల్లిలో జరిగిన చీటింగ్ పై తక్షణమే చట్టప్రకారం చర్యలు చేపట్టాలని డిఆర్డీఏ పిడీని కోరారు. కులాలు, మతాలకు అతీతంగా పాలన కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లు వచ్చే సమావేశాల్లో తప్పకుండా ఆమోదం పొందుతుందన్నారు. మహిళలు కూడా ప్రజాప్రతినిధులుగా సమర్థవంతంగా పురుషులకు ధీటుగా పని చేస్తున్నారని అన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామస్థాయిలో గ్రామైక్య సంఘాల సహాయకుల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు చేర్చడంలో పని కీలక పాత్ర పోషిస్తున్న వి.ఓ.ఏలు వారి నివేదికలను వేగంగా పంపే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా గ్రామ సంఘాల కార్యకలాపాలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగుతాయన్నారు. మూడు దశాబ్దాల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను వెలుగు పథకంతో ప్రారంభించి, ఎందరో మహిళలకు స్వయం ఉపాధి కల్పించారన్నారు. మహిళా సాధికారతకు అప్పట్లోనే తొలి అడుగు వేశారన్నారు. వి.ఓ.ఏలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ పనితీరును మరింత మెరుగుపర్చేందుకు ఈ స్మార్ట్ ఫోన్లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోనూ జీవిస్తూ ... నలుగురికి ప్రాణదానం చేసిన జగ్గయ్యపేట యువకుడు

▶▶ చేతికి అందిన కొడుకు దూరమైనా, మరో నలుగురి రూపంలో తమ బిడ్డ బతికే ఉంటాడని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

▶▶ వారి ఉదారతను ప్రశంసిస్తున్న పట్టణ ప్రజలు



జగ్గయ్యపేట ఏప్రియల్ 23 మనం న్యూస్ః జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఒక యువకుడు మరణించి కూడా మరో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాడు. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని చెరువు బజార్కు చెందిన ఉప్పుతోళ్ల విజయ్ కుమార్ (టాక్స్ కన్సల్టెంట్) ఈనెల 20వ తేదీన హైదరాబాద్లోని కూకట్పల్లి వద్ద స్కూటీపై వెళ్తుండగా ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలవ్వడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ, విజయ్ కుమార్ తల్లిదండ్రులు గొప్ప మనసు చాటుకున్నారు. తమ కుమారుడు ఇక లేడన్న సత్యాన్ని జీర్ణించుకుని, అతని అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. దీంతో విజయ్ కుమార్ గుండె, కిడ్నీలు, కాలేయం వంటి అవయవాలను సేకరించిన వైద్యులు, అత్యవసర స్థితిలో ఉన్న నలుగురికి అమర్చి పునర్జన్మ ప్రసాదించారు. చేతికి అందిన కొడుకు దూరమైనా, మరో నలుగురి రూపంలో తమ బిడ్డ బతికే ఉంటాడని ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. బిడ్డ మరణించిన అవయవాలను దానం చేసిన విజయ్ కుమార్ తల్లిదండ్రుల ఉదారతను పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన అవయవ దానం చేసిన ఉప్పుతోళ్ల విజయకుమార్ కి వివాహం కాలేదు. తండ్రి సుతారి పని చేస్తుంటారు. ఓ సోదరి ఉన్నారు. జీవనాధారమైన కుమారుడు మృతి చెందడంతో అనాథగా మారిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పేట వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విజయ్ కుమార్ మృతదేహానికి గురువారం అంత్రక్రియలను నిర్వహించారు.

# నగరంలో ఘనంగా 'నీది నాది మరో కథ' పోస్టర్ ఆవిష్కరణ




గాంధీనగర్, ఏప్రిల్ 23(మనం న్యూస్):ఆంధ్ర టాకీస్ బ్యాన్ర దార రవి స్వీయ దర్శకత్వంలో నూతన నటీనటులతో నిర్మిస్తున్న చిత్రం 'నీది నాది మరో కథ'. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్లో ఘనంగా ఆవిష్కరించారు. 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నెలబండ్ల బాలస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాజీకార్పొరేటర్ బాలస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి చిన్న చిత్రాలకు తమ వంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని, ఈ సినిమా త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు.దర్శక-నిర్మాత దార రవి మాట్లాడుతూ ఇది నేటి యువతకు చేరువయ్యే అద్భుతమైన ప్రేమకథ అని, కథలో వినోదంతో పాటు చివర్లో ఒక మంచి సందేశాన్ని కూడా ఇస్తున్నాం అని తెలిపారు. తమకు నటనపై ఉన్న మక్కువతో ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు హీరో హీరోయిన్లు గంగాధర్, ప్రవల్లిక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేముల దుర్గారావు, డిస్ట్రిబ్యూటర్లు జయరాం, ఓం, రమేష్ తదితరులు పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సినిమాలో భావన సురేష్, పవన్, ప్రసాద్ ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. జరుగు వెంకట్ కెమెరామెన్గా, దాసరి రవి ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు. మేనేజర్ శామ్యూల్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కొండపల్లి రవి తదితర సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి




▶▶ ఎంపిడీవో

నందిగామ,ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః నందిగామ మండలం అడవిరావులపాడు పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను ఎంపిడీవో ప్రసాదరావు గురువారం పర్యవేక్షించారు. కోనాయపాలెం వెళ్లే ఆర్‌బి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మట్టి దిబ్బలను జేసిబి లతో తొలగించి, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. రహదారి వెంట మళ్లీ వ్యర్థాలు వేయకుండా ఉండేందుకు గ్రీన్ మ్యాట్ వేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు.

# ఇంద్రకీలాద్రికి కొత్త శోభ..

**▸▸ సుందరీకరణకు సీఎం చంద్రబాబు ఆదేశం**



**విజయవాడ, ఏప్రిల్ 23,(మనం న్యూస్):** కనకదుర్గమ్మ ఆలయ ఆవరణను ఆధ్యాత్మిక శోభఉట్టిపడేలా సుందరీకరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్, కన్హా శాంతివనం ప్రతినిధులు సంయుక్తంగా దేవతా వృక్షాలు, పచ్చదనంతో కూడిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కొన్నేళ్లుగా అస్తవ్యస్తంగా ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా మార్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయోనని భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి



**నందిగామ, ఏప్రిల్ 23,(మనం న్యూస్):** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంతో పాటు, మే నెలలో వేసవి సెలవులు ప్రకటించాలని కోరుతూ నందిగామలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు నిరసన చేపట్టారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సీడీపీఓవోకు వినతిపత్రం అందజేశారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా సిబ్బందికి, చిన్నారులకు వెసులుబాటు కల్పించాలని సీఐటీయూ నాయకుడు గోపాల్ కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె. సరళ, సుజాత, ఫాతీమ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



**గుంటూరు, ఏప్రిల్ 23 (మనం న్యూస్ ప్రతినిధి):** వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్ .ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్ అన్నారు. గోరంట్ల అన్నపూర్ణ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి (పెద్ద గుడి)25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అష్ట బంధన మహా సంప్రోక్షణ సహిత మహా కుంభాభిషేకం,59 అడుగుల జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం మరియు భారీ ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్నదానం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యవర్గ సభ్యులు కంచర్ల ఆంజనేయులు ఎర్రం శెట్టి వేణుగోపాల్, గజవల్లి శివన్నారాయణ , దేవరశెట్టి సురేష్, ఆళ్ల శివా రెడ్డి, తెలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, పాలపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థకు ప్రతిష్టాత్మక అవార్డు

**ఇంటి పన్నుల వసూళ్లలో, కార్పొరేషన్ల విభాగంలో**

**మంగళగిరి-తాడేపల్లి కి 76.69% తో రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానం**



**మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్పొరేషన్ ల ఆస్తి పన్ను ల (ప్రాపర్టీ ట్యాక్స్) వసూళ్లలో మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ 76.69% తో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కు ప్రతిష్ఠాత్మక అవార్డు మరియు ప్రశంసా పత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా నగర పాలక సంస్థ కమీషనర్ అలీం బాషా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**▸▸ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**▸▸ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు**

జగ్గయ్యపేట ఏప్రియల్ 23 మనం న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో, రహదారి భద్రతను మెరుగుపరచే దిశగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు బుధవారం అవగాహన చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు కారణమయ్యే మలుపులు మరియు దృష్టి లోపం ఉన్న ప్రదేశాలలో డ్రైవర్లకు ముందస్తు హెచ్చరిక అందించేందుకు ఈ సందర్భంగా జగ్గయ్యపేట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావుమాట్లాడుతూ స్థితి, ఎత్తు, కోణం వంటి సాంకేతిక అంశాలను సమీక్షించి, అవసరమైన విషయాలను తీసుకోవలసిన భద్రతా చర్యలను వివరించారు. అలాగే ప్రమాదాలు సంభవిస్తున్న మలుపులు, జంక్షన్లు, టి.జంక్షన్,వై జంక్షన్, యు టర్న్, విజిబిలిటీ తక్కువగా ఉన్న ప్రదేశాలు గుర్తించిన ప్రాంతాల్లో హెచ్చరిక వేగ పరిమితి సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు హెల్మెట్ ధరించి రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యాలు పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని, వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను ముందుగానే గమనించి వేగాన్ని నియంత్రించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వర్షాకాలంలో వీటి ఉపయోగం చాలా ముఖ్యమన్నారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, వేగ పరిమితులను పాటించడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలను పూర్తిగా నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, వేగ నియంత్రణ పాటించడం, మలుపులు వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటి అంశాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు మరియు సిబ్బంది తో కలిసి .నేషనల్ హైవేపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# కఠోర పరిశ్రమకు మారుపేరు భగీరథ మహర్షి



**గుంటూరు, ఏప్రిల్ 23 :(మనం న్యూస్ ప్రతినిధి)** కఠోర పరిశ్రమకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు.భగీరథ మహర్షి జయంతి వేడుకలు గురువారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి బి.సి సంఘాల నాయకులతో కలిసి భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథుడు మహా జ్ఞాని,పరోపకారానికి పెట్టింది పేరు అన్నారం. దీక్షకం, సహనానికి ప్రతిరూపమని,ఎంత కష్టాన్నయినా భరించి అనుకున్నది సాధించే గొప్ప లక్షణం కలిగిన వ్యక్తి అన్నారు. భావి తరాలు భగీరథుని చరిత్రను మననం చేసుకుని స్ఫూర్తిని పొందాలని అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కఠోర పరిశ్రమకుభగీరథ ప్రయత్నం చేశారని నానుడిని గుర్తు చేశారు. భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భువికి తీసుకొచ్చారని అన్నారు. యువత మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని, కష్ట పడితే సాధించలేనిది ఏదీ లేదని గుర్తించాలని సూచించారు.యువతకు ప్రపంచంలో అనేక అవకాశాలు ఉన్నాయని,అందుకు అవసరమైన నైపుణ్యం సాధించాలని అన్నారు .భగీరథ మహర్షి వంటి మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించుకోవడం అంటే, వారిలో ఉన్న కష్టపడే తత్వం, త్యాగాలు,సమాజానికి అందించిన నైతిక విలువలు మననం చేసుకోవడం,వాటిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి,బి.సి సంఘాల నాయకులు వేములకొండ శ్రీనివాస్,జంపని నాగేశ్వర రావు, షేక్ షుకుర్,రాజకొండ నాగేశ్వర రావు,గొణుగుంట్ల సుధీర్, కె.వెంకయ్య ,సందేటి సాంబశివరావు,కర్నాటి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇ.వి.యం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, ఏప్రిల్ 23 : (మనంప్రతినిధి):** గుంటూరు గల ఇ.వి.యం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ గురువారం తనిఖీ చేశారు.గోడౌన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను,గార్డ్ రూంల పరిస్థితి, సీసీటీవీలో పనితీరు,ఇన్వర్టర్ స్థితి క్షుణ్ణంగా పరిశీలించారు.అనుక్షణం అప్రమత్తంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు,జిల్లా విపత్తుల నిర్వహణ,అగ్నిమాపక శాఖ అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి,ఆర్ అండ్ బి డిప్యూటీ ఎస్.ఇ,గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధనపై జిఎంసి కమిషనర్ ని అభినందించిన రాష్ట్ర పురపాలన,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్



గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 23 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగరపాలక సంస్థ మరోసారి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభాపురస్కారాన్ని అందుకుంది. గురువారం విజయవాడలోని ది స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్స్ లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 పై జరిగిన రాష్ట్ర స్థాయి కమిషనర్ల వర్క్ షాప్ లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, సిడిఎంఏ సంపత్ కుమార్ లు గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కి ప్రశంసా పత్రం, షీల్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూళ్లలో 2026-27లో గత సంవత్సరంతో పోలిస్తే 5 శాతం రాయితీతో వసూళ్లలో జిఎంసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు.ఇందులో నగరంలోని పన్ను చెల్లింపుదారులు చొరవతో పాటు జిఎంసి రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల సమిష్టి కృషి ఉందని,వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతు న్నామ న్నారు. నగరాభివృద్ధిలో ఆస్తి పన్ను వసూళ్లు ఎంతో కీలకమని,రాష్ట్ర స్థాయి గుర్తింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను మరింత స్పూర్తితో వసూళ్లు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.నగర ప్రజలు కూడా మరో 8 రోజుల్లో ముందస్తుగా చెల్లించే ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ,పాత బకాయిలు ఏక మొత్తంగా చెల్లింపులో వడ్డీపై 50 శాతం రాయితీ గడువు ముగుస్తున్నందున ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మీడియా ప్రతినిధులకు హెల్మెట్ల పంపిణీ



బాపట్ల ఏప్రిల్ 23 (మనం న్యూస్ ప్రతినిధి): బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ .తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు . పాల్గొని మీడియా ప్రతినిధులకు హెల్మెట్ లను పంపిణీ చేసి అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయవాడలో ముగిసిన జిల్లా స్థాయి ఫుట్బాల్ ఎంపికలు

- **ముఖ్య అతిథిగా శాప్ డైరెక్టర్, అర్జున అవార్డు గ్రహీత ఏ. రమణారావు**
- **అనంతపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక**



విజయవాడ,ఏప్రిల్,23,(మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శ్రీఖఅ) ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ మరియు రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాప్ డైరెక్టర్, అర్జున-ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఏ. రమణారావు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ఈ ఎంపికల ద్వారా బాలుర అండర్-15, అండర్-21 మరియు బాలికల అండర్-21 జట్లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28, 29, 30 తేదీల్లో అనంతపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. అనంతరం విజేతలకు మెడల్స్ అందజేసిన ముఖ్య కార్యనిర్వహణాధికారి (ఇఢ) కొల్లేటి రమేష్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి పి. బుజ్జి, ట్రెజరర్ బి. చక్రవర్తి, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పి. అజయ్ కుమార్, క్రీడా అధికారి పి. సురేంద్ర కుమార్, డీఎస్ఏ డీఎస్డీఓ కాకర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 400 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ




తాడేపల్లి, ఏప్రిల్ 23, మనం న్యూస్: సిపిఎం మాజీ శాసనసభ్యులు, పేదల పెన్నిధి అమరజీవి గుంటూరు బాపనయ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, దాతలు ఎం రామచంద్రారెడ్డి, వడ్డేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ షేక్ చిన్న రంగా షరీఫ్ సహకారంతో గురువారం సుమారు 400 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని, గుంటూరు బాపనయ్య సేవా సంఘం నిర్వాహకులు చేపట్టారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎన్నో అవమానాలకు, వివక్షకు గురైన గుంటూరు బాపనయ్య, కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య స్ఫూర్తితో, మార్క్సిస్ట్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, నిబద్ధతగా, ప్రజల కోసం పనిచేసిన గొప్ప నాయకుడని అన్నారు. పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, వ్యవసాయ కార్మికుల సమస్యల పైన నిరంతరం పనిచేసిన బాపనయ్య గొప్ప సేవా తత్పరుడని ఆయన కొనియాడారు. బాపనయ్య పేరుతో వేసవికాలంలో విద్యార్థులకు మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, గుంటూరు బాపనయ్య సేవా సంఘం అధ్యక్షులు నల్లపు కిషోర్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు మెల్లెంపూడి రవి, నూతక్కి రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జెడ్ఈడీ అవగాహన వర్క్షాప్



- **జీరో డిఫెక్ట్ – జీరో ఎఫెక్ట్ సర్టిఫికేషన్తో బహుళ ప్రయోజనాలు**

విజయవాడ,ఏప్రిల్,23,(మనం న్యూస్): విజయవాడ ఆటోనగర్లోని ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్లో గురువారం ర్యాంప్ (రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్) కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాస్థాయి జెడ్ఈడీ (జీరో డిఫెక్ట్ - జీరో ఎఫెక్ట్) సర్టిఫికేష్న అవగాహన కార్యక్రమం జరిగింది. స్కిల్ ఎక్స్ప్రెస్ ఏజెన్సీ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంకిత పాండే, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ, ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఆదర్శ్ కుమార్, హర్ష్ జంజారియా, మిలన్ శర్మ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ఉత్పత్తుల్లో లోపాలు లేకుండా నాణ్యతను పెంచడం (జీరో డిఫెక్ట్), పర్యావరణంపై దుష్ప్రభావం చూపని విధంగా తయారీ విధానాలను అవలంబించడం (జీరో ఎఫెక్ట్)పై వివరించారు. జెడ్ఈడీ సర్టిఫికేషన్ పొందే విధానం, ఇందుకు లభించే ప్రభుత్వ ఆర్థిక రాయితీలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలోని తయారీ యూనిట్లు జెడ్ఈడీ సర్టిఫికేషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను అందిపుచ్చుకొని, ఉన్నతంగా ఎదగాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం.మధు కోరారు. కార్యక్రమంలో వరల్ బ్యాంకు ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక పారిశ్రామికవేత్తలతో ముచ్చటించి, తయారీ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.సుధాకర్, శ్రీనివాసులురెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి ఎస్.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



తాడేపల్లి, ఏప్రిల్ 23, మనం న్యూస్: తాడేపల్లి ఉండవల్లి సెంటర్ భగీరథ మహర్షి యూత్ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు.ముందుగా భగీరథ మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భగీరథ మహర్షి యూత్ వారుభగీరథ మహర్షి ఒంటి కాలి పై కఠోర తపస్సును చేసి గంగను దివి నుండి భువి కి తీసుకొచ్చి జీవకోటికి గంగను అందించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షి యూత్ కమిటీ సభ్యులు కంభం సాయి చంద్,గార్లపాటి దుర్గారావు,గండికోట సోమేశ్వరం, కటారి తిరుపతిరావు,తల్లి బోయిన శ్రీను,కె.చందు కుమార్, ధూపాటి వాసు, నక్క సుబ్బారావు, కర్నాటి విజయ్, కటారి హరిబాబు, కటారి తేజ గోపి,ఎన్ గోపి, నరసింహ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం కావాలి



▶▶ జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ

గుంటూరు, ఏప్రిల్ 23 : (మనం న్యూస్ ప్రతినిధి): అభివృద్ధి పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేయాలని స్పష్టం చేశారు.శాఖల మధ్య సమన్వయం అవసరమని అన్నారు. రహదారులు, గృహ నిర్మాణం వంటి పనుల ప్రజలకు ఎంతో అవసరమని వాటి పట్ల దృష్టి సారించి త్వరితగతిన పూర్తి అయ్యేటట్లుగా అధికారులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన రహదారులు వాటి పరిస్థితుల వివరాలను పరిశీలించి తక్షణం పనులు పూర్తి చేయుటకు అవకాశం ఉన్న వాటిని అతివేగంగా పూర్తి చేయాలని అన్నారు.గృహ నిర్మాణ లబ్ధిదారులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని, వారికి అవగాహన కల్పించి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవసరమగు సాంకేతిక లాజిస్టికల్ సహకారాన్ని అందించాలని చెప్పారు. స్టేజ్ 3 డివియేషన్ ఉన్న కాంట్రాక్టర్ల తో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి ఆయా పనులను పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో రహదారులు భవనాల శాఖ అధికారులు, జల వనరుల శాఖ అధికారులు, విద్యుత్తు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి

▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు




గుంటూరు పశ్చిమ ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి): ప్రముఖ సాహితీవేత్త విలియం షేక్స్పియర్ జయంతి సందర్భంగా గుంటూరు ఒఓఇ కాలేజీలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.షేక్స్పియర్ కేవలం ఇంగ్లీష్ భాషకు పరిమితమైన రచయిత కాదని, ఆయన రచనల్లో సమాజం, వ్యక్తిత్వం,ఆలోచనా విధానం, మానవ మనస్తత్వం యొక్క విభిన్న కోణాలు ప్రతిబింబిస్తాయని, ఆయన రచనలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి పాత్రలో మనిషి స్వభావాన్ని అద్భుతంగా చిత్రీకరించిన గొప్ప నాటక కర్తగా షేక్స్పియర్ నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రపంచం ఒక వేదిక, అందులో మనుషులు నటులే అనే ఆయన భావనలో ఉన్న లోతైన ఆధ్యాత్మికతను,విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.నేటి యువతలో చాలా మంది ఇంజనీరింగ్,వైద్య రంగాలవైపు మాత్రమే మొగ్గు చూపుతున్నారని,సాహిత్యాన్ని తక్కువగా చూడటం సమాజానికి నష్టకరమని పేర్కొన్నారు. సాహిత్యం చదవడం అనేది కేవలం ఒక కోర్సు కాదని, అది ఒక జీవన విధానం అని, దీనికి ప్యాషన్తో పాటు లోతైన ఆలోచన అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి సేవ చేయాలని, సాహిత్యం ద్వారా జీవితాన్ని అర్థం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

▶▶ ఆర్ వైఎస్ఎస్ అధికారులను కలిసిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు




గుంటూరు (గోరంట్ల): ఏప్రిల్ 23 (మనం న్యూస్ ప్రతినిధి ) : గుంటూరులోని గోరంట్ల వద్ద ఉన్న రైతు సాధికార సంస్థ (ఖఖిఖి) రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య అధికారులను ఏపీ నేచురల్ ఫామ్ ఎంప్లాయిస్ యూనియన్ (అఐఖ్షీఇ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ బాబు, గుంటూరు జిల్లా కార్యదర్శి హనుమంత్ రావు లు గురువారం ఖఖిఖి ఈవీసీ విజయకుమార్, ఐఏఎస్ (ఖ్షీ) మరియు సీఈఓ రామారావు, ఐఏఎస్ (ఖ్షీ) ను కలిసి కమ్యూనిటీ నేచురల్ ఫామ్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న 2023 వేతనాలను విడుదల చేసేందుకు కృషి చేసినందుకు గాను అధికారులకు శాలువా కప్పి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిఎఫ్,ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. డి ఎం ఎం టి లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు.బాపట్ల జిల్లా లో పెండింగ్ వేతనాలు విడుదల కానీ వారికీ వేతనాలు విడుదల చేయాలన్నారు.మిగిలిన సమస్యలను కూడా సానుకూలంగా పరిష్కరించి, ఉద్యోగులకు అండగా నిలవాలని కోరారు.విజయనగరం లో తొలగించిన ఉద్యోగులను విధుల్లో తీసుకోవాలన్నారు.

# నగరంలో త్వరలో మరో ఏబీసీ సెంటర్



▶▶ ప్రతి రోజూ 50 కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక వ్యాక్సిన్

▶▶ కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

▶▶ ఏబీసీ సెంటర్ ను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు తూర్పు ఏప్రిల్ 23 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగరంలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక పొన్నూరు రోడ్డులోని ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్ ను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు ఈ సందర్భంగా కుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 50 కుక్కలకు వ్యాక్సిలేషన్ అందిస్తున్నారని, ఈ ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు. వ్యాక్సినేషన్ పూర్తయ్యాక ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడ వదిలేస్తున్నారని చెప్పారు, గుంటూరు నగరంలో మరో ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.పిచ్చి కుక్కలుగానీ,ఏదైనా ప్రమాదకరమైన కుక్కలుగానీ కనిపిస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మా కార్యాలయంలోనూ సంప్రదించవచ్చని చెప్పారు. వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి వేళల్లో పిల్లలను బయటికి పంపించవద్దన్నారు.వారువమూల శివారు ప్రాంతాల్లో నివసించేవారు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.కుక్కల నియంత్రణ విషయంలో నగరపాలక సంస్థ అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు.

# అంతర్జాతీయ వేదికపై గుంటూరు నగరపాలక సంస్థ ఖ్యాతి – ప్రతిష్టాత్మక 4వUNI–O GEM' అవార్డు



నగర పాలక సంస్థ,ఏప్రిల్,23,(మనం న్యూస్): అంతర్జాతీయ వేదికపై గుంటూరు నగరపాలక సంస్థ ఖ్యాతి - ప్రతిష్టాత్మక '4వ UNI–O GEM' అవార్డు కైవసంఐక్యరాజ్యసమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (యునిడో) అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా అందించే '4వ జెండర్ ఈక్వాలిటీ మొబిలైజేషన్ (జిఈఎం) అవార్డు'ను గుంటూరు నగరపాలక సంస్థ దక్కించుకోవడం పట్ల నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో బుధవారం యునిడో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఉమెన్ ఇన్ ఇండస్ట్రీస్' (ఐడిడబ్ల్యుఐ 2026) వేడుకల్లో భాగంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఫిన్లాండ్ మాజీ అధ్యక్షురాలు తార్జా హాలోనెన్, యునిడో మేనేజింగ్ డైరెక్టర్ సిసిలియా ఉగాజ్ ఎస్ట్రాడా, వియన్నాలోని ఐక్యరాజ్యసమితికి ఫిన్లాండ్ శాశ్వత ప్రతినిధి నీనా వాస్కున్లాహ్టి మరియు సీనియర్ జెండర్ ఈక్వాలిటీ లీడ్ ఆరేలియా పాట్రిజియా కాలాబ్రో వంటి అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు హాజరైన ఈ సదస్సులో గుంటూరు నగరానికి ఈ అరుదైన గౌరవం లభించింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యునిడో మేనేజింగ్ డైరెక్టర్లు సిసిలియా ఉగాజ్ ఎస్ట్రాడా మరియు ఫాటౌ హైదరా చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును గుంటూరు తరపున సస్టైనబుల్ సిటీస్ ప్రాజెక్ట్ మేనేజర్ మరియు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఓల్గా రతాజ్ అందుకున్నారన్నారు. మహిళా సాధికారితలో భాగంగా మహిళలను భాగస్వామ్యం చేయడం, ఎలక్ట్రికల్ ఆటోల ద్వారా కాలుష్య రహిత చెత్త సేకరణ ప్రారంభించడం అనేది సామాజిక ఉన్నతి, జీరో ఉద్గారాల సేకరణతో కూడిన ఒక విశిష్టమైన కలయికగా జీఎంసి చేపట్టిందన్నారు. గుంటూరు నగరంలో గతంలో వ్యర్థాల సేకరణ చేసే సుమారు 200 మందికి పైగా మహిళా కార్మికులను గుర్తించి, వారికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించి, అధికారికంగా ఈ-ఆటోల డ్రైవర్లుగా తీర్చిదిద్దడమే ఈ పురస్కారానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. మహిళా సాధికారతతో పాటు పర్యావరణ హితమైన 'హరిత ఆర్థిక వ్యవస్థ'లో (గ్రీన్ ఎకానమీ) ఈ మహిళలు కీలక భాగస్వాములుగా మారడం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. సాంకేతికతను సామాజిక మార్పు కోసం ఎలా వినియోగించవచ్చో ఈ ప్రాజెక్ట్ నిరూపించిందని, గుంటూరు నగరపాలక సంస్థ సాధించిన ఈ విజయం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతినిధులు, ప్రైవేట్ రంగ నాయకులు మరియు అంతర్జాతీయ అభివృద్ధి భాగస్వాముల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో గుంటూరు నగరపాలక సంస్థకు అవార్డ్ రావడం గర్వకారణమన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన కార్పొరేషన్ బృందానికి మరియు మహిళా డ్రైవర్లకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో గుంటూరును సుస్థిరమైన నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో చలివేంద్రాలు




## మజ్జిగ, తాగునీరు తో ప్రజల దాహార్తి, అలసట ను తీరుస్తున్న సుజనా -సుజలాచలివేంద్రాలు

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 (మనం న్యూస్)ః పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో సుజనా ఫౌండేషన్ సహకారంతో నియోజక వర్గంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.. సుజనా - సుజల పేరిట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలలో చల్లని నీటి తో పాటు మజ్జిగ కూడా పంపిణీ చేస్తున్నారు. సుజనా చౌదరి కార్యాలయం రూపొందించిన సుజనా - సుజలా చలివేంద్రాలు ఆయా కూడళ్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.. గత 3 రోజులుగా నియోజకవర్గంలోని సితార సెంటర్, చిట్టినగర్ చిట్టి గారి పార్కు దగ్గర, నెహ్రూ బొమ్మ సెంటర్, పంజా సెంటర్ ముసాఫిర్ ఖానా దగ్గర, మల్లిఖార్జున పేట సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి కింద, రథం సెంటర్ ఫ్లై ఓవర్ కింద, భవానీపురం శివాలయం సెంటర్, ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ. కార్యక్రమం చేపడుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పర్యవేక్షణలో స్తానిక సుజనా మిత్ర లు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఎండలో పనులు చేసుకునే కార్మికులు, ముఠా కార్మికులు, పాద చారులు, వాహన చోదకులు , విద్యార్థులు ఈ చలివేంద్రాల వద్ద చల్లని నీటితో పాటు మజ్జిగ సేవించి అలసట నుంచి ఉపశమనం పొందుతున్నారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు కోనియాడుతున్నారు..

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అందచేత




విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 (మనం న్యూస్)ః పశ్చిమ నియోజకవర్గం 48 వ డివిజన్ కి చెందిన గుండు గాయత్రి అనారోగ్య సమస్యతో బాధ పడుతోంది.. ఆమెకు సర్జరీ నిమిత్తం 1,80,000/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.. ఆమె ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు.ఆమెకు వైద్య సహాయం కోసం అయ్యే మొత్తాన్ని సహకారం చేయాలని సీఎం సహాయ నిధికి లేఖ రాసారు దీనికి సంబంధించిన ఎల్వోసీ పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితరాలికి అంద చేశారు.. కార్యక్రమంలో. మాజీ కార్పొరేటర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జనసేన పార్టీ రూట్ కోఆర్డినేటర్ బావిశెట్టి శ్రీనివాస్. జనసేన పార్టీ నాయకులు దుక్క దుర్గారావు , తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ, 54వ డివిజన్ టిడిపి ఎస్సీ నాయకులు మండే అంబేద్కర్, సుజనా మిత్ర లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి మహిళలు అంటే చులకన

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఎన్ డిఎ నేతలు




విజయవాడ తూర్పు ఏప్రిల్ 23 (మనం న్యూస్ ) మహిళలకి చట్టసభలో ప్రాతినిత్యం కల్పించాలని మోదీ ప్రభుత్వానిది. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ విజయవాడ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.ప్రధాని మంత్రిగా 2014 లో మోదీ బాధ్యతలు స్వీకరించాక నారీ శక్తీ వందనం ని ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్నారు.మహిళలకి చట్టసభల్లో ప్రాతినిద్యం కలిపించాలానే సంకల్పం మోదీ ప్రభుత్వానిది.మూడు దశాబ్దాలుగా మహిళ లకి ప్రాధాన్యత ఇస్తామంటూ ఎన్నికల హామీ వరకే ఉండిపోయింది 2014 కి ముందు ఉన్న ప్రభుత్వాలు.మోదీ ప్రభుత్వం లో అందిరితో చర్చించిన అనంతరం మెజారిటీ ఆధారంగా 2023 లో మహిళా బిల్లు ని ప్రవేశపెట్టారు.33శాతం అమలు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఆచరణలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ని ప్రవేశ పెట్టారు కానీ కాంగ్రెస్, వాటి మిత్ర పక్ష పార్టీ లు మహిళా రిజర్వేషన్ బిల్లు ని రకరకాల సాకులతో ఓటమి పాలయ్యేలా చూసారు.చట్టసభల్లో మహిళలకి ప్రాధాన్యత ఇచ్చే బిల్లు ని ప్రతిపక్షం వ్యతిరేకించింది దేశ వ్యాప్తంగా ఉండే మహిళలు ఎంతో ఆశతో ఎదురుచూసారు కానీ 54 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ ఓడించింది మహిళల కోసం మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించింది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మహిళల పై చిత్త శుద్ధి ఉంది.దక్షిణాది రాష్ట్రాలకి అన్యాయం జరుగుతుందని ఇలా ఏదొక సాకులు చెప్పి తాత్కాలికంగా ఓడించారు కానీ మోదీ నాయకత్వంలో తప్పకుండ ఈ బిల్లు ని ముందుకి తీసుకెళ్తాము.2034 ఎన్నికల వరకు కాకుండానే 2029 ఎన్నికల్లోపే ఈ బిల్లు ని అమలు చేసే ఉద్దేశంతో డిలీమిటేషన్ తో మహిళలకి చట్టసభల్లో న్యాయం చేయాలనీ ఉద్దేశం మోదీ ప్రభుత్వాని కి ఉంది .బీజేపీ కి ఉత్తరాది ప్రాంతంలో బలం ఉందని,ఉత్తరాధి రాష్ట్రంలో సీట్లు పెంచుతారని దక్షిణాది రాష్ట్రంలో సీట్లు రావని అబద్దపు ప్రచారాలు చేసారు.జనాభా ప్రాతిపదికన అయితే దేశంలో ఉండే అన్ని రాష్ట్రాలకి న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో డిలీమిటేషన్ అలాగే మహిళా బిల్లు ని ప్రవేశపెట్టారు.గత 25సంవత్సరాలుగా బీజేపీ లో కీలకమైన పదవులు మహిళలకి 33శాతం కింద అవకాశం ఇవ్వడం జరుగుతుంది... మన రాష్ట్రంలో 12.6 శాతం మాత్రమే 22మంది మహిళా శాసన సభ్యులు ఉన్నారు మహిళా రిజర్వేషన్ అనేది రాజకీయ వాగ్దానం కాకూడదు అనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ అమలు చేసే ప్రయత్నం చేసారు.డిలీమిటేషన్ ఎందుకని ప్రతిపక్ష పార్టీ లు అంటున్నారు కొన్ని కొన్ని పార్లమెంట్లలో 30 లక్షలు,25లక్షలు, 7లక్షల ఓటర్లు ఉంటారు...ఇలా ఎక్కువ మంది ఓటర్లు ఉండే ప్రాంతాలలో డివైడ్ చేసి అన్ని సమానంగా ఉంచే ఒక సిస్టమాటిక్ కార్యక్రమం అవుతుంది .ఇలా చేయటం తో మహిళలకి సైతం చక్కటి అవకాశాలు లభిస్తాయి ఇలాంటి అవకాశాలని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది.కావున మోదీ ప్రభుత్వం చేసే ప్రయత్నానికి మహిళలు అందరు అండగా నిలబడుతున్నారు.

### 2029 ఎన్నికల్లోపు మహిళా రిజర్వేషన్ ని అమలు చేసే దిశగా ముందుకి వెళ్తాంఃఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ

మహిళా రిజర్వేషన్ ని పార్లమెంట్ లో బిల్లు పెట్టినప్పుడు అందరం ఎంతో ఉత్కంట గా చూసాము.ఇదొక చారిత్రాత్మక బిల్లు అనే ఆశతో అందరు చూసారు.కానీ చివరికి మహిళలకి అవమానం జరిగింది.పితృస్వామ్య భావజాలాలు ఉన్న కొన్ని పార్టీ లు, దక్షినాది రాష్ట్రాలు ముందుకు రాకూడదనే భావం తో ఉండే కొన్ని పార్టీ లు మహిళలని రానివ్వకుండా అడ్డుకున్నారు.స్థానికంగా మహిళలకి స్థానిక సంస్థల్లో అవకాశం ఇచ్చారు మన ప్రగతి ఏంటో అందరికి చుపించాము 184 దేశాల జాబితాలో మహిళా సాధికారత లో 171వ స్థానంలో ఉన్నాము.మహిళా సాధికారత అని చెప్పుకునే మన దేశంలో మహిళల ని కించపరిచేలా పార్లమెంట్ లో ప్రతిపక్ష పార్టీ వ్యతిరేకించారు.మహిళా స్థితి గతులని మార్చడానికి కేంద్రం సపోర్ట్ చేస్తుంది..జనసేన రాష్ట్ర నేత పోతిరెడ్డి సునీత మాట్లాడుతూ మహిళా సాధికారతలోనే కాదు డెసిషన్ మేకింగ్ లో మనం ముందుంటాం.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకి న్యాయం చేస్తుంది.బీజేపీ ఆధ్వర్యంలో మహిళల కోసం మంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నారు మహిళా సాధికారతలోనే కాదు డెసిషన్ మేకింగ్ లో మనం ముందుంటాం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకి న్యాయం చేస్తుంది.బీజేపీ ఆధ్వర్యంలో మహిళల కోసం మంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషేధా రాజు, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, అధికార ప్రతినిధి యామిని శర్మ, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## కొండపల్లిలో అక్రమ నిర్మాణాలకు

# అధికారుల అండ?

- ఫిర్యాదులు ఉన్నా చర్యలు శూన్యం..
- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం
- మొదటి అంతస్తుకు మాత్రమే అనుమతి ఉంటే అదనపు అంతస్తులు ఎలా నిర్మిస్తున్నారు?
- టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు?
- ఫిర్యాదులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ ఉందా?

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23, ( మనం న్యూస్) : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమోలు కన్వర్షన్ ఎదురుగా ఉన్న రోడ్డులో మొదటి అంతస్తుకు మాత్రమే అనుమతి తీసుకుని, అనంతరం ఎటువంటి అదనపు అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. స్థానికులు పలుమార్లు మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉండగా, అవినీతి ఆరోపణల నడుమ చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.అనుమతులు లేని అంతస్తుల నిర్మాణం వల్ల భవన భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారన్న ప్రశ్న తలెత్తుతోంది. అధికారుల నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలపై మౌనం వెనుక భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి.ఫిర్యాదు చేసినా స్పందన లేదు.. అక్రమ నిర్మాణాలు ఆపే ప్రయత్నం లేదు.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ అధికారులు జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు.



# తల్లిఒడి లాంటివి అంగన్వాడి కేంద్రాలు



**మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ప్రవీణ్ కుమార్**

ఉయ్యూరు ఏప్రిల్ 23 (మనం న్యూస్)ః తల్లిఒడి లాంటి అంగన్వాడి కేంద్రాల సృష్టికర్త చంద్రబాబు నాయుడు ఆలోచన నేడు బాలింతలకు పసిపిల్లలకు పౌష్టికాహారం అందిస్తుంది ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉయ్యూరు రూరల్ మండలంలోని కడవకొల్లు గ్రామంలో గురువారంనాడు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆదేశాలతో అంగన్వాడికేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 1994-99 పరిపాలనా సమయంలోసమాజంలో ప్రజలందరూ సామాజిక ఆర్థిక సమానత్వం సాధించాలంటే విద్య మాత్రమే సరైన మార్గమని, ప్రజలందరికీ విద్యను చేరువ చెయ్యాలనే సదుద్దేశ్యంతో విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా అంగన్వాడి వ్యవస్థను తీసుకురావడం జరిగిందని ప్రవీణ్ తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఆహారం, వసతులు, పిల్లలకు బాలింతలకు అందించే పౌష్టికాహారం సంబంధించి వివరాలను అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించి టీచర్, సిబ్బంది పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తంచేసి, పౌష్టికాహారం పంపిణీలో ప్రణాళికాబద్ధంగా పిల్లలకు బాలింతలకు అందించడంలో మెరుగైన ఫలితాలను అందించాలని ఆయన సూచించారు. అంగన్వాడికేంద్రం ప్రాంగణం, పల్లంగా ఉండటం వలన గ్రామ కూటమి నాయకుల విజ్ఞప్తి మేరకు 7 ట్రాక్టర్ల మట్టిని దాతల సహకారంతో మెరక చేయడానికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా అధ్యక్షులు వేమూరి విజయ్, కార్యదర్శి చిట్టిబాబు, సీనియర్ నాయకులు కుప్పాల అంజిబాబు, కో యూనిట్ ఇంచార్జి ఊదర రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తోకల విజయ్ ప్రకాశ్, రైతు కార్యదర్శి గుత్తికంటి ప్రకాశ్, ఐటిడిపి మండల అధ్యక్షురాలు లాయర్ నందా ప్రగతి బ్యాంక్ ప్రెసిడెంట్ యాదమరెడ్డి రామకృష్ణబాబు, డైరెక్టర్ కొలవేంటిసుధాకర్, కూటమి నేతలు నందా వాసు, పినమల ప్రకాష్, ఈఓ నాగరాజు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకొని మనం చేసే పనులలో విజయం సాధించాలి

**తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్**



పెనమలూరు ఏప్రియల్ 23 (మనం న్యూస్)ః భగీరథ మహర్షి జయంతి సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం తాడిగడప గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన భగీరథ మహర్షి విగ్రహా ఆవిష్కరణలో పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ , కృష్ణాజిల్లా తెదేపా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి , ముఖ్యఅతిథిగా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మనం తలపెట్టిన ప్రతి పనిలో భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకొని ఆ పని విజయం సాధించేవరకు సంకల్పంతో ముందుకు వెళ్లాలని, తన ఘోర తపస్సుతో ఆకాశ గంగను దివి నుంచి భూమికి తీసుకువచ్చి భూమండలం అంత సస్యశ్యామలం చేసిన మహనీయుడు భగీరథ మహర్షి అని రాజేంద్రప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ భగీరథ మహర్షి సంకల్పంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, మన భావితరాల భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా చేయాలని జీవో ఇవ్వడం ఆనందదాయకమని బోడె ప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా తెదేపా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని గురుమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం అఫీషియల్ మెంబర్ వెలగపూడి శంకర్ బాబు,సగర కార్పొరేషన్ డైరెక్టర్లు తాడిశెట్టి వీరస్వామి, గజ్జల గణేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి శివరామ ప్రసాద్, అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పితా గోపీచంద్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు మరియు నియోజకవర్గంలో ఉన్న సగర సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విప్పర్లపల్లిలో శ్రీలక్ష్మీనరసింహా స్వామి శీతల ప్రతిష్ట మహోత్సవం



**శీతల ప్రతిష్ట విశిష్టతను వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

రొంపిచర్ల, ఏప్రిల్ 23,(మనం న్యూస్)ః రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం శీతల ప్రతిష్ట మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు . ఈ మహోత్సవానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు తదితర పంచామృతాలతో స్వామివారికి శీతల అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ శీతల ప్రతిష్ట విశిష్టతను భక్తులకు వివరించారు. ప్రతిష్ట సమయంలో యాగాది క్రతువుల వల్ల విగ్రహంలో ఏర్పడే ఉష్ణాన్ని తగ్గించి, దేవతా మూర్తిలో సౌమ్యతను, శాంతిని నెలకొల్పడమే శీతల ప్రతిష్ట ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ముఖ్యంగా నరసింహ స్వామి వంటి ఉగ్ర రూపాలకు శీతల ప్రతిష్ట అత్యంత అవసరం అని, దీని వల్ల స్వామివారు భక్తులకు శాంతిని, శుభాలను ప్రసాదిస్తారని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, విప్పర్లపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రొంపిచర్ల మండల ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# దుర్గమ్మ సేవలో రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ ఇంద్రకీలాద్రి ఏప్రిల్ 23 (మనం న్యూస్)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ (ఖిఉఇ) అనిల్ చంద్ర పునేఠా గురువారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలిసారిగా అమ్మవారిని దర్శనానికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్కు దుర్గమ్మ దేవస్థాన ఈవో వికె శీనా నాయక్ ఘన స్వాగతం పలికారు. పునేఠా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేయగా,ఈవో శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. దర్శనానంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఈవోను అడిగి తెలుసుకున్నారు.

# హాకర్లకు గుర్తింపు కార్డులుఇవ్వాలి

**సిఐటీయు రాష్ట్ర నాయకులు దోనేపూడి.కాశీనాథ్ పిలుపు**



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 23 (మనం న్యూస్)గవర్నర్ పేట శ్రీ శ్రీ భవన్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.సిఐటియు రాష్ట్ర నాయకులు దోనేపూడి.కాశీనాథ్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే.దుర్గారావు మాట్లాడుతూ విజయవాడలో చిరువ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హాకర్లు వేలాది మంది ఉన్నారని వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం ఉపాధి చూపించకపోయినా, ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. హాకర్లు నగర వ్యాప్తంగా బట్టలు, పండ్లు, పూలు, తినుబండారాలు, కూరగాయలు, ఆకుకూరలు, ప్లాస్టిక్, ఫ్యాన్సీ సామాన్లు, నిత్యావసర సరుకులను రోడ్ సైడు ఫుట్ పాత్ మీద, మార్కెట్ల కూడళ్ళలో, తోపుడుబండ్లు, సైకిళ్ళు. ప్లాట్ రిక్షాల ద్వారా ఇంటింటా తిరుగుతూ అమ్ముతుంటారు. వీరి ఉపాధిని దెబ్బతీసి నోటి దగ్గర కూడును లాగేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు, పోలీసులు వేధింపులు పెరిగాయి. ఇప్పటికైనా హాకర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డీలేని ఋణాలు ఇవ్వాలని, పోలీస్ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ముద్ర లోన్ లు ఇవ్వాలి. ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి.కార్మిక చట్టాలలో మార్పులు చేయవద్దు, హాకర్లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ మే 5న మున్సిపల్ కార్యాలయం దగ్గర మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. కావున ఈమహాధర్నా కార్యక్రమంలో హాకర్లందరూ వ్యాపారం బంద్ చేసి పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజయవాడ హాకర్స్ తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) పిలుపునిస్తున్నదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ఎం. సోమేశ్వరరావు, విజయవాడ హాకర్లు తోపుడు బండ్ల యూనియన్ (సీఐటీయూ ) అధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి సి.హెచ్.మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మస్తాన్, సాంబిరెడ్డి, పెద్దబాజీ, అల్తాఫ్, శ్రీను, పి.శ్రీను,లక్ష్మి, వై.రమణ,తదితరులు పాల్గొన్నారు

# ఫైనల్స్‌ను తలపించిన మంగళగిరి వాలిబాల్ లీగ్-4



**▶▶ 12 జట్ల మధ్య 6 మ్యాచ్లు ప్రేక్షకులను అలరించిన పోటీలు**

**▶▶ సురేష్ యూత్ మోరంపూడి, స్టార్ యూత్ నవులూరు, బీజేఆర్ యూత్ పెద వడ్లపూడి, మన్నం అశోక్ యూత్ ఈమని, కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు, టీమ్ హల్క్ రత్నాల చెరువు జట్ల విజయాలు**

తాడేపల్లి, ఏప్రిల్ 23, మనం న్యూస్ః తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ నాలుగవ రోజు ఫైనల్స్ ను తలపించేలా కొనసాగాయి. మొత్తం 12 జట్ల మధ్య 6 మ్యాచ్లు ఉత్కంఠభరితంగా నిర్వహించబడ్డాయి. మంత్రి నారా లోకేష్ సహకారం తో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సంబరాలలో భాగంగా వాలీబాల్ లీగ్ 4 నిర్వహణ అవేంజెర్స్ నవులూరు మరియు సురేష్ యూత్ మోరంపూడి జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో సురేష్ యూత్ మోరంపూడి జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. స్టార్ యూత్ నవులూరు మరియు సీకే హై స్కూల్ జట్ల మధ్య జరిగిన పోటీలో స్టార్ యూత్ నవులూరు టీమ్ గెలుపొందింది. బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి మరియు ఆల్ స్టార్స్ చినకాకాని జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి టీమ్ విజయం సాధించింది. మన్నం అశోక్ యూత్ ఈమని మరియు ఫ్యాక్టరీ బుల్స్ తాడేపల్లి టౌన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో మన్నం అశోక్ యూత్ ఈమని టీమ్ ఆధిపత్యం చాటింది.కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు మరియు వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య జరిగిన పోటీ ఫైనల్స్ తలపించేలా జరుగగా హోరహోరీ పోరులో కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు టీమ్ విజయం సాధించింది, టీమ్ హల్క్ రత్నాల చెరువు మరియు లెవెన్ రైజర్స్ కృష్ణాయపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో టీమ్ హల్క్ రత్నాల చెరువు టీమ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు. మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ రోజురోజుకు మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.పోటీలలో గెలుపొందిన విజేతలకు నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద లక్ష న్నర రూపాయలను అరవపల్లి శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి కింద లక్ష రూపాయలు కోగంటి ప్రసాద్ తృతీయ బహుమతి కింద 50 వేలు నగదును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ల సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు. ఈవెంట్ స్పాన్సర్లు గా శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తెనాలి డబల్ హార్స్ గ్రూప్, సిగ్నేచర్ డైన్, మంగళాద్రి డెవలపర్స్, సెలారా ఫైన్ జ్యూవెలరీ, మాన్విక్ హ్యాండీక్రాఫట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిరాంతరయంగా అందించడం జరుగుతుంది. టోర్నమెంట్ వాటర్ బాటిల్స్ స్పాన్సర్ గా జీ సత్యన్నారాయణ, ఫుడ్ స్పాన్సర్ గుత్త కిషోర్, స్నాక్స్ స్పాన్సర్ గా షేక్ రియాజ్ లు తమ సేవలను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కోటప్పకొండ చరిత్రను తెలిపే
# డాక్యుమెంటరీ ఆవిష్కరణ




**▶▶ ముఖ్యఅతిథిగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట, ఏప్రిల్ 23,మనం న్యూస్ః నరసరావుపేట శాసనసభ్యుల కార్యాలయంలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రాష్ట్ర దేవాదాయ శాఖ సౌజన్యంతో రూపొందిన 'కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి వారి దేవాలయ చరిత్ర' డాక్యుమెంటరీ ఫిలింను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆవిష్కరించారు. ప్రముఖ సినీ నటులు, కళారత్న డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ ఈ డాక్యుమెంటరీని కళాంజలి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించి దర్శకత్వం వహించారు. త్రికోటేశ్వరస్వామి క్షేత్ర మహత్యం, స్థల పురాణం, ఆలయ చరిత్రను ఈ చిత్రంలో వివరంగా పొందుపరిచారు. శతాబ్దాల చరిత్ర కలిగిన కోటప్పకొండ దేవాలయ విశిష్టతను దృశ్యరూపంలోకి తీసుకురావడం వెనుక డాక్టర్ చిట్టినేని చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్యే అరవిందబాబు కొనియాడారు. కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ ఇలాంటి డాక్యుమెంటరీలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. కోటప్పకొండ క్షేత్రం లక్షలాది మంది భక్తులకు ఆరాధ్య దైవంగా ఉన్న నేపథ్యంలో దాని చరిత్రను డాక్యుమెంటరీ రూపంలో భద్రపరచడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. దర్శక నిర్మాత డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి. చంద్రశేఖర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్యుమెంటరీని వీక్షించారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల చరిత్రను డాక్యుమెంటరీలుగా మలిచే కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ చేపట్టడం హర్షణీయమని పలువురు పేర్కొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్లుగా పశు ఔషధి విక్రయ కేంద్రాలు



**▶▶ అందుబాటులో వెటర్నరీ మందులు, అనుబంధ ఉత్పత్తులు**

**▶▶ కేంద్రాల ఏర్పాటుకు కొత్తగా మూడు సొసైటీలకు అనుమతులు**

**▶▶ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

(విజయవాడ,మనం బ్యూరో)ః పశుసంవర్ధక రంగ అభివృద్ధిలో కీలకమైన పశు ఔషధి విక్రయ కేంద్రాలు (పీఏవీకే) వన్ స్టాప్ సెంటర్లుగా సేవలందిస్తాయని.. వెటర్నరీ మందులతో పాటు అనుబంధ ఉత్పత్తులు కూడా ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. నందిగామ, తిరువూరు, మైలవరం పశువైద్యశాలల్లో పశు ఔషధి విక్రయ కేంద్రాల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హతలున్న ప్రైమరీ షీప్ బ్రీడర్స్ కోపరేటివ్ సొసైటీ, రైతు ఉత్పత్తి సంఘాలకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందించి పాడి రైతులకు పశువైద్య ఖర్చుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఔత్సాహిక సంఘాల ద్వారా పశు ఔషధి విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, బ్రాండెడ్ డ్రగ్స్తో పోల్చితే జనరిక్ ఔషధాలు 40 శాతం నుంచి 85 శాతం వరకు తక్కువ ధరకు లభిస్తాయని తెలిపారు. అర్హతలు కలిగిన ఫార్మసిస్టులను అందుబాటులో ఉంచడంతో పాటు మార్గదర్శకాల ప్రకారం అర్హతలున్న సంస్థలకు మాత్రమే పశు ఔషధి విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతలిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. ఈ కేంద్రాలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యకలాపాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంత రావు,,,ఉమ్మడి కృష్ణా జిల్లా గొర్రెల,మేకల పెంపకం దార్ల సంఘం చైర్మన్ దూద్దుకూరి వెంకట కృష్ణారావు తో పాటు సహకార, డ్రగ్ కంట్రోల్, ఆర్ అండ్ బీ తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహర్షి భగీరథుని స్ఫూర్తితో
# జల సంరక్షణకు పెద్దపీట

**▶▶ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,ఏప్రిల్, 23,(మనం ప్రతినిధి)ః గంగను భూమ్మీదకు తెచ్చిన మహనీయులు మహర్షి భగీరథను స్మరించుకుంటూ సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ జల సంరక్షణలో కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మహర్షి భగీరథ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి భగీరథుని చిత్రపటానికి పూల మాలలు వేసి మహనీయుని స్ఫూర్తి పథాన్ని స్మరించుకున్నారు. భగీరథుని పట్టుదల స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గాన్ని, అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. 100 రోజుల కార్యాచరణతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నీటి వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను కాపాడుకోవడం వంటి అంశాల్లో ప్రజలందరూ చైతన్యంతో ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.జగ్గయ్య, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



మచిలీపట్నం,ఏప్రిల్, 23,(మనం న్యూస్): కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు లో పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.రమేష్,విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు కలెక్టరేట్ పరిపాలన అధికారి రాధిక పలువురు ఉద్యోగులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మొక్కజొన్నను మద్దతు ధరకే కొనుగోలు చేయాలి



మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్: మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడిలో నియోజకవర్గ రైతు సంఘం నాయకులు చల్లపల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన 'మొక్కజొన్న రైతుల సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మొక్కజొన్న అనేక పరిశ్రమలకు ఆధారమని, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ రైతుకు మాత్రం సరైన ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వాలే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాయని, అదే తరహాలో ఏపీలోనూ వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా, మద్దతు ధర లభించక రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని విమర్శించారు. ఈ సదస్సులో పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం వెంకమ్మకు సత్కారం

మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్ : నవులూరు ట్యాంక్ సెంటర్లోని జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గడప వెంకమ్మను శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు రుద్రు త్రిశూల, శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం త్రిశూల మాట్లాడారు. హైస్కూల్ కు వెంకమ్మ హెచ్ఎం గా వచ్చిన మూడు సంవత్సరాలలో గతం కంటే హైస్కూల్లో విద్యార్థుల చేరికలు, పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగటానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కొల్లి వెంకట్రావు, తోట శ్రీనివాస బాబు, బత్తుల నాగరాజు, మర్రి ఏసుబాబు, కొత్త శ్రీను, పేరుబోయిన వెంకటేశ్వరరావు, చెన్నకేశవులు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, జడ నాగరాజు, స్థానిక శివాలయం మాజీ ధర్మకర్త రుద్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి సాగుతో నేల తల్లి ఆరోగ్యం బాగు

- సమతుల ఎరువుల వినియోగంపై దృష్టిపెట్టాలి
- రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి
- ధర్తీ మాత బచావో అభియాన్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




(విజయవాడ, మనం బ్యూరో): ప్రకృతి సాగుతో నేలతల్లి ఆరోగ్యం బాగుంటుందని.. ఈ సాగు విధానాలతో పాటు సమతుల ఎరువుల వినియోగంపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ ఏపీఎస్ రెడ్డి హాల్లో ధర్తి మాత బచావో అభియాన్ (భూ మాత పరిరక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేయాల్సిన అవసరముందన్నారు. పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందిస్తూ, సాగు ఖర్చులను తగ్గించడం, నేల సారాన్ని పెంచడం వంటివాటిపై ప్రధానంగా దృష్టిపెట్టాలన్నారు. రైతులు రసాయన ఎరువులతో పాటు జీవ ఎరువులను సమతులంగా వినియోగించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. ముఖ్యంగా నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఎరువుల తయారీ సంస్థలు, శాస్త్రవేత్తలు కలిసి రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువుల సరఫరా, వినియోగంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొంటూ పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన ఎరువులు ఇతర ప్రాంతాలకు మళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఎరువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికంగా యూరియా వినియోగం జరుగుతున్న 100 గ్రామాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సరిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, జిల్లా సహకార అధికారి అనిత, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం, కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్త డా. శివ ప్రసాద్, పరిశ్రమల శాఖ ఐపీఓ రవి, ఆర్సీఎఫ్, సీఐఎల్ సంస్థల ప్రతినిధులు పునీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరముల ప్రారంభం

విజయవాడ,ఏప్రిల్, 23, (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశములననుసరించి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్.టి.ఆర్ మరియు కృష్ణా జిల్లాల ఆధ్వర్యములో బాస్కెట్ బాల్, బాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, వెయిట్ లిఫ్టింగ్ వంటి వివిధ క్రీడలకు సంభందించి వేసవి శిక్షణ శిబిరములను మే 01 నుంచి 31 వ తేది వరకు నిర్వహించబడుచున్నవి. సదరు వేసవి శిక్షణా శిబిరములలో ఎన్.టి.ఆర్ మరియు కృష్ణా జిల్లాలకు చెందిన 16 సంవత్సరములలోపు బాల బాలికలు వారి పేర్లను రిజిస్టర్ చేయించుకొని ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోనవలసినదిగా మరియు అవసరమగు ఇతర పూర్తి వివరములకు ఎన్.టి.ఆర్ జిల్లాకు సంబదించి 98661 34016 మరియు కృష్ణా జిల్లాకు సంబంధించి 94946 43658 నెంబర్లలో సంప్రదించవచ్చునని డాఐఐ రమేష్ కొల్లేటి, ముఖ్య కార్య నిర్వహణాధికారి, స్టెప్, క్రిషి జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు కాకర్ల కోటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ స్పోరట్స్ డెవలప్మెంట్ అధికారి వారు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేసియున్నారు.

# ఘనంగా మదర్సా 50వ వార్షికోత్సవం

మంగళగిరి, ఏప్రిల్ 23, మనం న్యూస్ : మంగళగిరి ఈద్గా కమ్యూనిటీ హాల్లో దర్సొగాహ్ ఎ -ఇస్లామి(మదర్సా) వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్, ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మదర్సా స్కూలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ స్కూల్లో ఇహపర లోకాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో అంతరిస్తున్న విలువలను కాపాడుతూ, మంచి విలువలతో కూడిన విద్యను పిల్లలకి అందించడం జరుగుతుందన్నారు. ఉర్దూ అకాడమీ కూడా ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకాడమీకి రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. త్వరలోనే అకాడమీ కంప్యూటర్ సెంటర్స్, లైబ్రరీలలో కంప్యూటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఐహెచ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్ ఫహీమ్, రాష్ట్ర మైనార్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రం, అంజుమన్ కార్యదర్శి హనీఫ్ షా ఖాదరి, ముస్లిం యువతరం గౌరవ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ అహ్మద్, హాజీ హనీఫ్, ముస్లిం పెద్దలు మునీర్, ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, దర్సొగాహ్ ఎ -ఇస్లామి స్కూల్ ఎడ్యుకేషనల్ అండ్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

